
16వ పేజీలో...

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

గురువారం 27, ఆగస్టు 2026 16 పేజీలు



2వ పేజీలో...

# అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల

మంత్రి తుమ్మల

రఘునాథపాలెం మండలం జింకలతాండలో 13 ఎకరాల్లో గురుకుల పాఠశాల

నిరుపేద విద్యార్థులకు 10 శాతం ఉచిత సీట్లు

స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం అర్బన్, ఆగస్టు 26(ప్రభాతవార్త)

గిరిజన ప్రాంతంలో విద్యా ప్రమాణాలను మరింత పెంచడంతో పాటు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు సైతం నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించే దిశగా రఘునాథపాలెం మండలం జింకలతండాలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామినారాయణ గురుకుల పాఠశాల నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి బుధవారం భూమిపూజ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 13.10 ఎకరాల్లో స్వామి నారాయణ గురుకుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఈ పాఠశాలలో


2వ పేజీలో...

# అధికారుల అంచనా తారుమారు

ప్రత్యామ్నాయ పంటలే శరణ్యం

వర్షాలు కురవాలని వరుణ యాగం

వర్షాలపై అన్నదాత ఆశలు

ఈ నెలాఖరు వరకు వేచి చూసే ధోరణి

ఆరుతడి పంటలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఎల్ నినో ఎఫెక్ట్‌తో అన్నదాత ఆగమాగం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త

అన్నదాత అనుకున్నది ఒకటి జరిగింది మరొకటి. మృగశిర కార్తెపై ఆశలు పెట్టుకున్న అన్నదాత ఆశించిన వర్షాలు కురవకపోవడంతో దిగాలు చెందారు. శ్రావణమాసంలోనైనా వర్షాలు కురుస్తాయని ఆశించారు. శ్రావణమాసం ప్రవేశించి పది రోజులు అయినప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో అన్నదాత ఆగమాగం అవుతున్నారు. ఏమి పాలు పోనీ పరిస్థితి నెలకొంది. ఇంకా వర్షాలు కురుస్తాయని ఆశిస్తున్నారు. వరుణ దేవుడు కరుణించాలని ప్రార్థిస్తున్నారు. పూజలు చేస్తున్నారు. ఈ నెలాఖరు వరకు వేచి చూసే ధోరణిలో ఉన్నారు. ఆ తర్వాత ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించేలా అన్నదాత చర్యలు తీసుకుంటున్నారు. వానాకాలం సీజన్ ప్రారంభం సమయంలో వ్యవసాయ శాఖ అధికారులు ఎన్ని ఎకరాలలో ఏ ఏ పంటలు వేయాలో అంచనాలను రూపొందించారు. కానీ అధికారుల అంచనాలు తారుమారు అయ్యాయి. 50శాతం వరకు రైతులు వరి సాగు చేసేందుకు ఆసక్తి చూపటం లేదు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీరు కూడా విడుదల చేసే పరిస్థితి కనిపించకపోవడంతో అన్నదాత వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నెలాఖరు వరకు వేచి చూసి ఆ తర్వాత ఆశలు వదులుకొని ఇక ప్రత్యామ్నాయ పంటలైన ఆరుతడి పంటలు సాగు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. పత్తి, పెసర, కంది, మినుములు, కూరగాయలు, ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసేందుకు కార్యాచరణ రూపొందించుకున్నారు.

# గంజాయి కేసులో.. గరం.. గరం..

కోర్టు రికార్డులపై కలకలం..!

ఎక్సైజ్‌లో ఇద్దరిపై సస్పెన్షన్ వేటు..!

నిందితుడు జారుకున్నాడు..

అధికారులు బుక్కయ్యారు..!

పత్రాల వ్యవహారంలో పేచీ..

ఎస్‌హెచ్‌ఓపై చర్య..!

డ్యూటీలో డొల్లతనం..

ఖాకీలపై కొరడా..!

3వ పేజీలో...



భద్రాచలం ,ప్రభాతవార్త:

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన గంజాయి కేసులో ఇద్దరు నిందితుల్లో ఒకరు తప్పించుకోవడం, అనంతరం కేసుకు సంబంధించిన పంచనామా, ఇతర రికార్డుల విషయంలో అవకతవకలకు పాల్పడిన ఘటనపై ఉన్నతాధికారులు కొరడా ఝుళిపించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, కేసు దర్యాప్తులో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారన్న ఆరోపణలపై భద్రాచలం ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ లీలామునిస్సా, కానిస్టేబుల్ రవికుమార్‌లపై సస్పెన్షన్ వేటు పడింది.

సీఎస్‌లో...

# పాల్వంచలో ఘనంగా మీలాద్ ఉన్ నబి వేడుకలు

ఉహించని రీతిలో శాంతి ప్రదర్శన

వందల సంఖ్యలో పాల్గొన్న ముస్లిం



## అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల

మొదటి పేజీ తరువాయి..

1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన అందించనున్నారన్నారు. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో పాఠశాల భవనాలు, విద్యార్థులకు అవసరమైన ఆధునిక సౌకర్యాలతో క్యాంపస్ రూపుదిద్దుకోనుందని తెలిపారు.విద్యతో పాటు మానవతా విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థ, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా విద్యాబోధన సాగనుందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ విలువలను విద్యార్థుల్లో పెంపొందించేలా గురుకుల్ విద్యా విధానం ఉండనుందన్నారు.తెలంగాణలో స్వామి నారాయణ గురుకుల్‌కు ఇది 5వ విద్యాసంస్థ అని మంత్రి అన్నారు. పాఠశాలలో అందు బాటులో ఉండే సీట్లలో 10 శాతం సీట్లను ఎలాంటి ఫీజు లేకుండా నిరుపేద విద్యార్థులకు కేటాయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు అప్పగించారన్నారు. దీంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందే అవకాశం లభించనుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలతో పాటు ఖమ్మం జిల్లా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు నాణ్యమైన విద్యను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ఈ విద్యా సంస్థ ఏర్పాటు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, మానవతా విలువలను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని, స్వామినారాయణ గురుకుల్ విద్యా విధానం ఈ లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, స్వామి నారాయణ్ గురుకుల్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల అంచనా తారుమారు

మొదటి పేజీ తరువాయి..

అధికారుల అంచనాల్లో 50 శాతం సాగు తగ్గింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ఇప్పటికీ సాగునీటి సమస్య స్పష్టంగా కనబడుతుంది. రానున్న రోజుల్లో సూపర్ ఎల్ నినో ప్రభావము మరింత చూపనుందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. దీనిని బట్టి చూస్తే ఇక వరి సాగు చేయటం ఇబ్బందికరమని చెప్పక తప్పదు. అందుకే ప్రభుత్వం కూడా ఆరుతడి పంటలే సాగు చేయాలని స్పష్టం చేసింది. గ్రామాల్లో అధికారులు ఈ మేరకు పర్యటిస్తూ రైతులను చైతన్య పరుస్తున్నారు. ఒక్కొక్క అధికారి గ్రామాల్లో పదిమంది రైతులను కలిసి ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని అవగాహన పెంపొందిస్తున్నారు. ఈనెల 20 వరకు అవగాహన కల్పించే కార్యక్రమం కొనసాగింది. అన్నదాత మృగశిర కార్తె ప్రవేశించినప్పటి నుంచి ఎరువులు, విత్తనాలు సాగుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు. వర్షాల కోసం ఎదురుచూసి ఫలితం లేదని నిర్ణయించుకున్నారు. అవసరమైతే క్రాఫ్ హాలిడే ప్రకటించేందుకు సైతం అన్నదాత సిద్ధమయ్యారు. పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు ఆరుతడి పంటలు సాగుచేసిన నష్టపోతామని భావించిన అన్నదాత పలుచోట్ల ఆరుతడి పంటలపై దృష్టి సారించేందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదు. వాతావరణ ప్రతికూల పరిస్థితుల్లో ఆశించిన దిగుబడి సాధించడం కష్టమని భావించిన అన్నదాత అవసరమైతే ఖాళీగా ఉండామని అనుకుంటు న్నాడు తప్ప ఇతర పంటలు సాగు చేసే నష్టపోయి అప్పుల పాలు అయ్యేందుకు ఇష్టపడటం లేదు. కొంతకాలం వేచి చూసి అవసరమైతే యాసంగి సాగు చేసుకోవచ్చని భావిస్తున్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ప్రతికూల పరిస్థితుల్లో పంటలు సాగు చేసి నష్టపోయే దానికంటే ఒక అడుగు వెనక్కేసి వేచి చూస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. కొన్ని గ్రామాలలో ఆరుతడి పంటల సాగు కూడా అన్నదాతకు పరిస్థితులు అనుకూలంగా లేవు. ఈ వానాకాలం సీజన్ పై ఎంతో ఆశలు పెట్టుకున్న అన్నదాత పూర్తిస్థాయిలో నిరాశ చెందారు. ఊహించని వర్షాభావ పరిస్థితులు నెలకొనడం అటు ప్రభుత్వానికి ఇటు అన్నదాతకు ఇబ్బందిగానే ఉంది. రైతు మేళాలలో విత్తనాలను సైతం కొనుగోలు చేసుకున్న అన్నదాత ఇప్పటికి వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నెలాఖరు వరకు పరిస్థితులు అనుకూలిస్తే వరి సాగు చేస్తామని లేని పక్షంలో ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తామని అన్నదాత అంటున్నారు. వ్యవసాయ బావులు, బోర్ల కింద కూడా అంతంత మాత్రం గానే వరి సాగు చేశారు. రైతులకు పెట్టుబడి పెరుగుతుందే తప్ప ప్రయోజనం కలిగే పరిస్థితి లేకుండా పోయింది. ఈ వారకాలం సీజన్లో ఎరువులు, విత్తనాల కొరత ఏర్పడలేదు. రైతులకు అన్ని సరిపడా అందుబాటులో ఉన్న నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులు వారి ఆశలను నీరుగార్చాయి. ఏది ఏమైనప్పటికీ త్వరలో సూపర్ ఎల్ నినో ఏర్పడే అవకాశం ఉండడంతో అన్నదాత ఆందోళన చెందుతున్నారు.

# పేదల సొంతింటి కల సాకారం





14వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తోందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలు స్థానిక కౌన్సిలర్ నిరుడు ఉపేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర హాజరై నూతన గృహాలను రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి కొత్త ఇళ్లను పరిశీలించారు. తమకు సొంత ఇల్లు కల్పించినందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యేను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా లబ్ధిదారుల ఎంపిక కొనసాగుతోందని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా వేలాది పేద కుటుంబాల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి వార్డుకు చేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని కోరం కనకయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సందీప్, హౌసింగ్ ఏఈ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్ల సూర్యం, మండల అధ్యక్షుడు రామ్ మహేష్, కౌన్సిలర్లు ఉల్లింగ విజయలక్ష్మి, చిల్లా విజయ భారతి, సైదా మియా, గందె సదానందం, జాఫర్ బాయ్, అజ్మీరా వంశీ, కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అజయ్, కాంగ్రెస్ నాయకులు దొడ్డ డానియల్, చిల్లా శ్రీనివాస్, కుస్నోత్ రాము, పూణ్యం సురేందర్, భార్గవ్, ఇంద్ర, వాసుదేవులు, చెంచమ్మ, వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఫైనల్ బిల్లు మంజూరు..

**నేటి నుంచే ఖాతాల్లో జనెలల నిరీక్షణకు తెర.**

**4,958 కుటుంబాలకు ఊరట**

**మార్చి 31లోపు నిర్మాణాలు పూర్తి చేసిన వారికే చెల్లింపులు**

**భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లోనే అత్యధిక లబ్ధిదారులు**

*యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:*

ఇల్లు కట్టేశారు.. గృహప్రవేశం చేసేశారు.. కానీ చివరి బిల్లు మాత్రం రాలేదు. అప్పులు చేసి నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎదురుచూపులకు ప్రభుత్వం ఎట్టకేలకు తెరదించింది. మార్చి 31లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఫైనల్ బిల్లులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నేటి నుంచి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో ఫైనల్ బిల్లుల నగదు జమ కానుంది. జిల్లాలో ఫైనల్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్న 4,958 కుటుంబాలకు ఈ నిర్ణయం భారీ ఊరటనివ్వనుంది.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం తొలి విడతలో 9,785 ఇళ్లు మంజూరు కాగా, 9,650 మంది లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇందులో ఇప్పటికే 4,958 మంది ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసుకున్నారు. అయితే నిర్మాణం పూర్తయినా ఫైనల్ బిల్లు అందకపోవడంతో కొంతకాలంగా లబ్ధిదారులు ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారు. తాజాగా ప్రభుత్వం చెల్లింపులకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో వారి నిరీక్షణకు తెరపడింది.నియోజకవర్గాల వారీగా చూస్తే ఆలేరు నియోజకవర్గంలో అత్యధికంగా 2,061 మంది ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్నారు. భువనగిరి నియోజకవర్గంలో 1,618 మంది పూర్తిచేయగా, మునుగోడు నియోజకవర్గంలో 645 మంది, నకిరేకల్ నియోజకవర్గంలో 334 మంది, తుంగతుర్తి నియోజకవర్గంలో 300 మంది ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్నట్లు అధికారుల రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఈ ఐదు నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 4,958 మంది ఫైనల్ బిల్లుల చెల్లింపులకు అర్హులుగా ఉన్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రారంభించినప్పటి నుంచి విడతల వారీగా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. అయితే చివరి దశలో నిర్మాణం పూర్తయినప్పటికీ ఫైనల్ బిల్లులు విడుదల కాకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొందరు అప్పులు చేసి నిర్మాణాలు పూర్తి చేయగా, మరికొందరు కుటుంబ అవసరాలను పక్కనపెట్టి ఇంటి పనులకు డబ్బులు వెచ్చించారు. ఫైనల్ బిల్లు వస్తే అప్పులు తీర్చుకోవచ్చని ఆశగా ఎదురుచూశారు. ప్రభుత్వం తాజా ఉత్తర్వులతో ఆ కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించనుంది.జిల్లాలో తొలి విడతకు సంబంధించి మంజూరైన 9,785 ఇళ్లలో 9,650 నిర్మాణాలు ప్రారంభం కావడం పథకం అమలులో పురోగతిని సూచిస్తోంది. మరోవైపు నిర్మాణాలు పూర్తయిన ఇళ్లకు ఫైనల్ బిల్లులు విడుదల కావడంతో మిగిలిన నిర్మాణాలు కూడా వేగం పుంజుకునే అవకాశముంది. అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తయిన ఇళ్లను నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులైన ప్రతి లబ్ధిదారుడి ఖాతాలో బిల్లు జమ అయ్యేలా చర్యలు చేపట్టాల్సి ఉంది.నేడు మొదలయ్యే చెల్లింపులతో నెల తరబడి ఫైనల్ బిల్లుల కోసం ఎదురుచూసిన 4,958 కుటుంబాల కళ్లలో ఆశలు చిగురించనున్నాయి. ఇల్లు పూర్తయినా బిల్లు కోసం ఆగిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ఆర్థికంగా అండగా నిలవనుంది.

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా.. పోతెం సహదేవుడు పెద్ద

*అడిశర్లపల్లి,26 ఆగష్టు ప్రభాతవార్త:*

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా పోతెం సహదేవుడు మాదిగను నియమిస్తూ ఆ సంఘం జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం నాడు నల్గొండ పీఆర్టీయూ భవనలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ విస్తృత స్థాయి సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పోతె సహదేవుడు మాట్లాడుతూ ఆ ఎన్నిక సహకరించిన జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్యకు, రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు, జిల్లాల్లో ఎమ్మార్పీఎస్ సంఘం బలోపేతానికి, ప్రజల సమస్యల కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు,

## లెక్చరర్ల వేధింపుల వల్లే విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం.

**సమగ్ర విచారణ జరపాలి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి : బొడ్డుపల్లి కృష్ణ.**

*దేవరకొండ, ఆగష్టు 26, ప్రభాత వార్త :*

నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి కస్తూర్బా విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు రసాయనం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు.బుధవారం దేవరకొండ పట్టణంలో ఆయన ఒక సమావేశంలో మాట్లాడుతూ.. విద్యార్థినులు చేసిన ఆరోపణల ప్రకారం లెక్చరర్ల వేధింపులు, తరగతి గదిలో పరుష పదజాలంతో దూషించడం, చదువులో వెనుకబడుతున్నామనే ఒత్తిడి వంటి కారణాలతోనే వారు ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు తెలుస్తోందన్నారు.

# మండల పర్యటనలో మెచ్చ కు సొంత పార్టీ నుండే ఊహించని షాక్

**పార్టీ కీలక నేతలు**

**పర్యటనకు దుమ్మా....**

**ఉన్న నాయకులతోనే మామ అని**

**ముగించిన వైనం ..**

**సమన్వయం లేకపోవటమే**

**కారణమా..!**

**లేక నియోజకవర్గ కీలక**

**నాయకులను కలుపుకుని**

**పోవటంలో వైఫల్యమా..!**

**చర్చనీయాంశంగ పర్యటన....**

**వంటెద్దు పోకడతో ముఖ్య**

**నాయకులు దూరంగా**

**ఉన్నామంటూ మండల నాయకుల**

**బహిరంగ ఆరోపణలు....**



చంద్రుగొండ ప్రభాతవార్త

అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, మెచ్చా నాగేశ్వరరావు బుధవారం చంద్రుగొండ మండల పర్యటన ఆ పార్టీ శ్రేణుల్లో తీవ్ర చర్చనీయాంశం గా మారింది .మండల కొందరు నాయకులు ఆయన పర్యటనకు దూరంగా ఉండటం, ఉన్న నాయకులతోనే కార్యక్రమం మమ అని ముగించటంతో పర్యటనలో పాల్గొన్న వారు సైతం అయోమయానికి గురి అయ్యారు. ముఖ్య నాయకులు కార్యక్రమానికి దూరంగా ఉండటం పై పార్టీ శ్రేణుల్లో పలు రకాల ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా కీలక నేతలు మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర , ఎమ్మెల్సీ తాతా మధు వంటి వారితో సమన్వయం లేకపోవటం , మరో వైపు నియోజకవర్గ కీలక నేతలు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, వగ్గెల పూజ వంటి వారిని కలుపుకుని పోవటంలో విఫలమై అతని ఒంటెద్దు పోకడలే కారణం అని కూడా పలువురు నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.మరో వైపు ఇటీవల పలువురు నాయకులు స్థానిక ఎన్నికల్లో పార్టీ కీలక నాయకులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ అభ్యర్థుల కోసం పని చేసి తర్వాత మళ్ళీ మెచ్చా సైన్యం పేరుతో హాల్చల్ చేస్తున్నారు అని ఇటువంటి పరిణామాలతో దీని వెనక ఎవరు ఉన్నారో తేలాలి అని మండల నాయకులు అందరూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ కీలక నాయకులపై ఒత్తిడి తెచ్చారు అని, అదీ కాకుండా చంద్రుగొండ మండలంలోని బుధవారం జరిగే కార్యక్రమం గురించి కనీసం మండల సమన్వయ కమిటీ సభ్యులతో కూడా చర్చించలేదు అని అందులో భాగమే కొందరు ముఖ్య నాయకులు మూకుమ్మడిగా బహిష్కరణ అన్న అభిప్రాయం కూడా వ్యక్తం అవుతున్నది.ఈ పరిణామాల్ని కార్యక్రమంలో పాల్గొన్న కొందరు తప్పు పడుతుండగా మరికొందరు సమర్థిస్తూ...... ఇటీవల కాలంలో నియోజవర్గంలో ఇతర మండలాల్లో కూడా ఇదే విధంగా ఒంటెద్దు పోకడలతో పార్టీ నాయకుల పైన నోరు జారి........ ఉంటే ఉండండి పోతే పోండి, నా మాటే శాసనం అనే వ్యాఖ్యలు చేశారు అని ఈ పార్టీ ఏ ఒక్కరి సొంతం కాదు అని కెసిఆర్ గెలుపు కోసం పని చేసే ప్రతి నాయకున్ని కలుపుకుని పోవాల్సి న బాధ్యత నాయకత్వం పై ఉంటుంది అని కానీ ఇక్కడ ఆది..... కొరవడటంతోనే పార్టీ అధిష్టానం నాయకత్వం మార్పుపై దృష్టి సారించింది అని, అందులో భాగమే ముఖ్య నాయకులు డుమ్మా కొట్టి ఉండొచ్చు అని కూడా ఆశాభావం వ్యక్తం చేశారు.ఏది ఏమైనప్పటికీ నాయకులు అందరూ ఒకేసారి దూరంగా ఉండటంపై భవిష్యత్ లో ఏమి జరగబోతుందో అన్నది పలువురు ఆసక్తిగా చర్చించుకోవడం మండలంలో సర్వత్రా చర్చనీయాంశం అయింది. ఇప్పటికైనా రాష్ట్ర నాయకత్వం సమాలోచన చేసి అందరి ని సమన్వయ చేసి ముందుకు పోతే తప్ప రెండవ తారీకు నుండి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వెయ్యి రోజుల పరిపాలన లో సమరభేరి కార్యక్రమంలో మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ పూర్తిగా విఫలమయ్యే ప్రమాదం ఉంది అని ఆ పార్టీ సీనియర్లు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇకపోతే మండలంలో జరిగిన పార్టీ దిమ్మల ఆవిష్కరణ లో మెచ్చ మరియు రేగ సేన అతి తక్కువ కొందరు యూత్ తప్ప జన సమీకరణలో నాయకులు పూర్తిగా విఫలం అయ్యారని అదేవిధంగా దీనంతటికీ వర్గ పోరు మరియు గ్రూప్ రాజకీయాలే ప్రధాన కారణమని ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు గతంలో ఆ పార్టీని ముందుండి నడిపించి నియోజకవర్గాన్ని ఏలిన అనుచరుడే ప్రభాత వార్త ప్రతినిధితో మాట్లాడడం చూస్తే మాజీ ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడ పోవడం వట్టిదేమి కాదు..... నిజమే అన్నట్లు చెప్పనవసరం లేదనుకుంటా....... అందుకేనేమో ఇన్నాళ్లయిన మెచ్చ ను మండల ప్రజలు మెచ్చక పోవడం అన్న చర్చ మండలంలో దుమారం లేపుతుంది. ఆ పార్టీ నాయకులు కొందరు మండలంలో జరిగిన దిమ్మల ఆవిష్కరణ కార్యక్రమానికి మండలంలో భారీగానే వసూలు దందా లో కొండంత అయితే .... అక్కడ జరిగిన కార్యక్రమం మాత్రం గోరంతే అంటూ పలువురు చోట నాయకులు చెవులు కోరుకుంటున్నారు. ఇంకా దురదృష్టకరమైందంటే మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మా గ్రామానికి అది ఇచ్చిండ్రు ఇది చుండ్రు అంటూ జై నామ నామనే అన్న ఆ నాయకుడే ఆ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఫోటో కూడా ఫ్లెక్సీలో పెట్టకపోవడం చూస్తే దీన్నే అంటారు గురువు నామాకే నామాలు పెట్టిన శిష్యుడుగా ఆ నాయకుడు మిగిలిపోయారు అని మండలంలో ఆ పార్టీ ముఖ్య నాయకులు బహిరంగంగానే చర్చించుకుంటున్నట్లు సమాచారం.....




## కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించిన మంత్రి సీతక్క

ప్రభాతవార్త ఏటూరునాగారం ఆగస్టు 26:



మండల కేంద్రంలోని వై జంక్షన్ లో ఏర్పాటుచేసిన మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క బుధవారం ప్రారం భించారు, ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. నేటి నుండి గ్రామ సభలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎస్ ఐ ఆర్ ఓటర్ జాబితాను పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్ ఐ ఆర్ ములుగు డిస్ట్రిక్ట్ ఇంచార్జి ప్రకాష్, ములుగు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్, జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ తాజ్, జిల్లా సెక్రటరీ ఎండీ ఖలీల్ ఖాన్, శివాలయం కమిటీ చైర్మన్ మడుగురి ప్రసాద్ ,జిల్లా అధికారప్రతినిధిముక్కెర లాలయ్య, డివిజన్ ఆత్మ చైర్మన్ కర్ల అరుణ, చెన్నూరి బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్,టౌన్ అధ్యక్షులు కే రంజిత్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, డైరెక్టర్లు, సర్పంచులు, సీనియర్ నాయకులు,జిల్లా, మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గంజాయి కేసులో గ'రం' గరం..!

**కోర్టు రికార్డులపై కలకలం..!**

**ఎక్సైజ్‌లో ఇద్దరిపై సస్పెన్షన్ వేటు..!**

**నిందితుడు జారుకున్నాడు..**

**అధికారులు బుక్కయ్యారు..!**

**పత్రాల వ్యవహారంలో పేచీ..**

**సీఐపైచర్య..!**

**డ్యూటీలో డొల్లతనం.. ఖాకీలపై కొరడా..!**

భద్రాచలం ,ప్రభాతవార్త:

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన గంజాయి కేసులో ఇద్దరు నిందితుల్లో ఒకరు తప్పించుకోవడం, అనంతరం కేసుకు సంబంధించిన పంచనామా, ఇతర రికార్డుల విషయంలో అవకతవకలకు పాల్పడిన ఘటనపై ఉన్నతాధికారులు కొరడా ఝుళిపించారు. విధి నిర్వహణలో నిరక్ష్యం, కేసు దర్యాప్తులో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారన్న ఆరోపణలపై భద్రాచలం ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ లీలామునిస్సా, కానిస్టేబుల్ రవికుమార్‌లపై సస్పెన్షన్ వేటు పడింది.భద్రాచలం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన గంజాయి కేసులో ఇద్దరు నిందితుల్లో ఒకరు తప్పించుకోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కేసుకు సంబంధించిన పంచనామా, ఇతర రికార్డుల పరిశీలనలో పలు అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై ఖమ్మం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సమర్పించిన నివేదిక ఆధారంగా భద్రాచలం శీబీవీ లీలామునిస్సాను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.కోర్టుకు సమర్పించిన పత్రాలపైనా అనుమానాలుకేసుకు సంబంధించిన పత్రాలను కోర్టుకు సమర్పించే విషయంలోనూ నిబంధనలు పాటించలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా కోర్టును తప్పుదోవ పట్టించేలా పత్రాలు సమర్పించారంటూ వచ్చిన నివేదికను ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది. కేసు దర్యాప్తు, రికార్డుల నిర్వహణలో జరిగిన లోపాలపై శాఖాపరమైన విచారణకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.కానిస్టేబుల్‌పైనా చర్యలుఈ వ్యవహారంలో విధి నిర్వహణలో నిరక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కానిస్టేబుల్ రవికుమార్‌ను కూడా సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కేసులో బాధ్యత వహించిన సిబ్బంది వ్యవహారశైలిపై శాఖలో చర్చనీయాంశంగా మారింది.క్రమశిక్షణక తప్పితే శిక్ష తప్పదు ఎక్సైజ్ శాఖలో విధి నిర్వహణలో నిరక్ష్యం, కేసుల దర్యాప్తులో నిబంధనల ఉల్లంఘన, రికార్డుల విషయంలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవనే సంకేతాలను ఈ ఘటన స్పష్టం చేస్తోంది. సంబంధిత అధికారులపై శాఖాపరమైన విచారణ పూర్తయిన అనంతరం మరిన్ని చర్యలు ఉండే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

ప్రభాతవార్త ఏటూరునాగారం ఆగస్టు 26 :



మండల కేంద్రంలో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) జన్మదినాన్ని పురస్క రించుకుని ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జమా మసీదు నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) బోధించిన శాంతి, సోదరభావం, మానవత్వం, పరస్పర గౌరవం వంటి విలువలను ప్రజలకు వివరించారు. మత సామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం సమాజంలో మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు యువకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**సర్టిఫికెట్లు పోయినవి**

చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన యంద్రాతి శిరీష W /0 నరేష్ నేను 10/6/2026వ తేదీన నేను చదువు కున్న టెన్త్ క్లాస్ మెమో, ఏఎన్ఎం (ఎంపి హెచ్‌డబ్ల్యు) మెమో, నర్సింగ్ ప్రొవిజి నల్ సర్టిఫికెట్, నర్సింగ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను తీసుకొని పాతర్లపాడు నుంచి ఖమ్మం వెళ్తుండగా మార్గం మధ్యలో నా చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు ఉన్న కవర్ పోయినది. పోయినటువంటి సర్టిఫి కెట్ల కవర్ కోసం పాతర్లపాడు నుంచి ఖమ్మం వరకు ఎన్నిసార్లు వెతికిన కానీ దొర కలేదు కావున నా యందు దయవుంచి నాకు సర్టిఫికెట్లు ఇప్పించి న్యాయం చేయగలరు. **ఇట్లు : తమ విధేయులు, ఎంద్రాతి శిరీష 9440616824**




# పచ్చని భద్రాచలమే లక్ష్యం

**మొక్కలు నాటడమే కాదు..**
**సంరక్షణకూ ప్రాధాన్యం**
**డీఎస్పీ అరుణ్ కుమార్**
**పోలీస్ స్టేషన్ ఆవరణలో**
**మొక్కలు నాటిన అధికారులు**

**భద్రాచలం, ఆగస్టు 26(ప్రభాతవార్త):**



భద్రాచలం పట్టణాన్ని పచ్చని వనంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం డీఎస్పీ ఎం. అరుణ్ కుమార్, సీఐ ఎం. నాగరాజు హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని నిరంతరం సంరక్షించినప్పుడే పచ్చదనం విస్తరిస్తుందని పేర్కొన్నారు. భద్రాచలాన్ని పచ్చని నగరంగా తీర్చిదిద్దేందుకు గ్రీన్ భద్రాద్రి చేపడుతున్న హరిత కార్యక్రమాలకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా వాటి సంరక్షణను నిరంతర బాధ్యతగా స్వీకరించాలని గ్రీన్ భద్రాద్రి సభ్యులు పేర్కొన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రజలను భాగస్వాములను చేస్తూ మరిన్ని హరిత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షుడు ఆర్. రామకృష్ణ రెడ్డి, సెక్రటరీ రంజిత్ నాయక్, కోశాధికారి ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు డా. గోళ్ల భూపతి రావు, న్యాయ సలహాదారు పామరాజు తిరుమల రావు, మహిళా కార్యదర్శి సావిత్రి, ఎస్ఐ రామకృష్ణతో పాటు పోలీసు సిబ్బంది, గ్రీన్ భద్రాద్రి సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగాల ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు ఎస్సై మేడాప్రసాద్**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులు ఉచిత శిక్షణ కొరకు స్థానిక పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఐ మెడ ప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ శ్రీ రోహిత్ రాజ్, ఐపీఎస్ సూచనల మేరకు త్వరలో వెలువడనున్న పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు పోటీ పడే అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు ఉచిత వసతి కల్పించనున్నట్లు తెలిపారు. బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అర్హులైన ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు ఫారమ్‌ను పూర్తిచేసి ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని సూచించారు. అభ్యర్థులకు సెప్టెంబర్ 6న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు ఉచిత రెసిడెన్షియల్ వసతి కల్పించి, పోలీస్ పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా సన్నద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. పోలీస్ ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని కోరారు.

## అంత్యక్రియలకు చిన్న అరుణాచలం ట్రస్ట్ ఆర్థిక సహాయం

**దుమ్ముగూడెం : ప్రభాతవార్త (ఆగస్టు 26)**

మండల పరిధిలోని చిన్న బండిరేవు గ్రామానికి చెందిన నల్లగట్ల సాగర్ అనే యువకుడు మంగళవారం గుండెపోటుతో మృతి చెందిన సంగతి పాఠకులకు తెలిసిందే మృతుని అంత్యక్రియల కోసం నరసాపురం గ్రామంలో వెలిసియున్న చిన్న అరుణాచల క్షేత్రం ట్రస్టు తరుపున ఆలయ వ్యవస్థాపకుడు శివనాగ స్వామి 3 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించారు యువకుడు మృతి బాధా కరమని ఆ కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని శివనాగస్వామి తెలిపారు.

## దుమ్ముగూడెం వాసి రమేష్ మృతదేహానికి పలువురు నివాళులు

**దుమ్ముగూడెం : ప్రభాతవార్త (ఆగస్టు 26)**



దుమ్ముగూడెం గ్రామంలో పుట్టి పెరిగి బెంగళూరులో స్థిరపడిన లగడపాటి రమేష్ (50) అనారోగ్యం పాలై మంగళవారం బెంగళూరులో మృతి చెందాడు మృతదేహాన్ని స్వగ్రామం దుమ్ముగూడెం గ్రామానికి కుటుంబ సభ్యులు తీసుకొని వచ్చారు అందరితో కలివిడిగా ఉండి పుట్టిన ఊరికి సంఘసేవ చేస్తూ పలువురి మన్ననలు పొంది మంచి వ్యక్తిగా అందరి నోట ఉన్న వ్యక్తి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి అనేకమంది స్నేహితులు బంధువులు గ్రామస్తులు రమేష్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు వారి కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు దుమ్ముగూడెం గ్రామంలో సి.ఎస్.ఐ స్కూలు శిథిలావస్థకు చేరడంతో పూర్వ విద్యార్థులందరూ ఆ పాఠశాల పునర్నిర్మాణానికి పూనుకున్నారు అందులో రమేష్ ఎంతో కీలకమైన పాత్రను పోషించాడు పాఠశాల పునర్నిర్మాణానికి కొంత ఆర్థిక సహాయాన్ని అందించాడు పాఠశాల నిర్మాణ సమయంలో ప్రారంభ సమయంలో బెంగళూరు నుంచి ప్రత్యేకంగా తన స్వగ్రామం పలుమార్లు సందర్శించి గ్రామంపై తాను చదివిన చిన్ననాటి పాఠశాలపై తన అభిమానాన్ని చాటుకున్నాడు అటువంటి వ్యక్తి మృతి చెందడం ఎంతో బాధాకరమని పలువురు తమ దుఃఖాన్ని వ్యక్తపరిచారు

## యువతిని మోసం చేశాడంటూ సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌పై కేసు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

పెళ్లి చేసుకుంటానని నమ్మించి మూడేళ్లుగా ప్రేమించి, యువతి గర్భవతి అయిన అనంతరం మరో యువతిని వివాహం చేసుకున్నాడనే ఆరోపణలపై బూర్గంపహాడ్ కు చెందిన సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ సాయికుమార్‌పై బూర్గంపహాడ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం బూర్గం పహాడ్ గ్రామానికి చెందిన సాయికుమార్ తనను గత మూడేళ్లుగా ప్రేమిస్తూ, పెళ్లి చేసుకుంటానని నమ్మించాడని యువతి ఆరోపించింది. ఈ క్రమంలో తాను గర్భవతి అయినప్పటికీ, తనను వివాహం చేసుకోకుండా సాయి కుమార్ మరో యువతిని పెళ్లి చేసుకున్నాడని ఫిర్యాదు చేసిందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మణుగూరు ఏరియాలో మైనింగ్ స్టాఫ్ నిరసన

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 26:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో బుధవారం సింగరేణి మైనింగ్ స్టాఫ్ తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలిపారు. అనంతరం ఏరియా జీఎం దుర్గం రామచందర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ నెల 27న హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ వద్ద శాంతియుత నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే బొగ్గు ఉత్పత్తి, భద్రతపై ప్రభావం పడేలా సమ్మెకు వెళ్తామని మైనింగ్ స్టాఫ్ ప్రతినిధి బి. సురేందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ ప్రతినిధులు బి. గణేష్ కుమార్, ఎ. దైవేశ్వరరావు, డి. సుకుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 26:**

అశ్వాపురం మండలం, మంచి కంటినగర్ ఆరిఫా రోస్ని రీమా వృద్ధాశ్రమంలో అశా ్వపురం జామా మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్. అబ్దుల్ శబ్బీర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు మొహమ్మద్ ప్రవక్త 1501 వ జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధులకు పండ్లు, పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహమ్మద్ ప్రవక్త సూచించిన సద్ మార్గంలో ప్రతి ఒక్క ముస్లిం సోదరులు పాటించి జాలి, దయా, కరుణ తో తోటి వారితో సోదర భావంతో మెలగాలని, వీరి వీరిగా దానధర్మాలు చేస్తూ, మొహమ్మద్ ప్రవక్త మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షేక్, మునీర్, ఎండి అమర్, షేక్ చాంద్ పాషా, సయ్యద్. యాకుబ్ అలీ, షేక్. హుస్సేన్ అలీ, షేక్ సాదిక్ పాషా, షేక్ అంజాత్, షేక్. అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనా....ప్రజా వంచన పాలనా

**సంక్షేమ పథకాలను రద్దు చేసిన పాలకులు.**
**ఆరు గ్యారంటీలు అటకెక్కినట్టేనా..?**
**హామీలు అమలు చేయలేక అడ్డగోలు మాటలు.!**
**బిఆర్ఎస్ నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్నా అశోక్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 26:**




రాష్ట్రంలో ప్రజా పాలన కాదు ప్రజల ఆశలను వంచించిన వంచకుల పాలన నడుస్తుందని, అన్ని పేద వర్గాలకు గత ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను రద్దు చేశారని, అన్ని సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. అశ్వాపురంలోని తెలంగాణ భవన్లో బుధవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను ఈ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని, ప్రజాపాలన కాదు దగా పాలన నడుస్తుందని కమిషన్ల పాలన నడుస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల కొరకు ప్రవేశపెట్టిన అనేక పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం రైతులను రాచి రంపాన పెడుతుందని, అసంపూర్తిగా రుణమాఫీ చేసి, అరకొర గా రైతుబంధు ఇస్తున్నారని, బోనస్ అని చెప్పి బోగస్ మాటలు చెప్పారని, దానిని ఈ సంవత్సరం 7 రకాలకు తగ్గించారని, గత ప్రభుత్వం రైతు చనిపోతే ఆ కుటుంబానికి ఆసరా గా ఐదు లక్షల రూపాయలు బీమా చెల్లించిందని, ఈ ప్రజా పాలనలో దాన్ని పూర్తిగా రద్దు చేశారన్నారు. అలాగే పేద కుటుంబాల ఆడబిడ్డ పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తో వారిని గత ప్రభుత్వం ఆదుకున్నారని ఈ పాలనలో దాని పూర్తిగా రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ వంటిని అధికారంలోకి రాగానే మర్చిపోయారని, ఆరు గ్యారంటీలు అని ప్రగల్భాలకు పోయి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అటకెక్కించారన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో 12 లక్షల రూపాయలు ప్రతీ దళిత కుటుంబానికి ఇస్తామన్నారని ఎంత మందికి ఇచ్చారో లెక్క చెప్పాలని, సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారుహామీలు అమలు చేయలేక అడ్డగోలు మాటలు ప్రతిపక్షాలపై మాట ్లాడుతూ తమ చేతగాని తనాన్ని బయట పెట ్టకుందని, పాలన అంటే ప్రతిపక్షాల గొంతు నొక్కటం కాదని, ప్రజలకిచ్చిన వాగ్దానాలు ముందు నెరవేర్చాలన్నారు. మీరెన్ని మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టినా మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసేదాకా ప్రభుత్వం వెంటపడతామని, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని వర్గాలను ఏకం చేసి బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని, ఇప్పటికైనా ప్రభుత్వం మాయమాటలు పక్కకు పెట్టి ప్రజలకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని లేకపోతే తీవ్ర ఆందోళనలు తప్పవని వెన్న అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఖమ్మం ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం ఆగస్టు 26(ప్రభాత వార్త )



ఖమ్మం జిల్లా ప్రజలకు మరింత సులభతరమైన, సమర్ధవంతమైన ఆధార్ సేవలను అందించేందుకు స్థానిక మమత హాస్పిటల్ రోడ్,కవిరాజ్ నగర్ లో ఏర్పాటు చేసిన ఖమ్మం ఆధార్ సేవా కేంద్రం ను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కొత్తగా ప్రారంభించిన ఖమ్మం ఆధార్ సేవా కేంద్రంలో ప్రజలకు సౌకర్యవంతమైన ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అన్ని వయస్సుల వారికి కొత్త ఆధార్ నమోదు, డెమోగ్రాఫిక్ అప్‌డేట్లు, బయోమెట్రిక్ అప్‌డేట్లు తదితర సేవలను యు ఐ డి ఏ ఐ మార్గదర్శకాల ప్రకారం అందించనున్నారు. కొత్త ఆధార్ నమోదు పూర్తిగా ఉచితమని తెలిపారు. ప్రజలకు మరింత సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ఈ కేంద్రంలో ఆదివారాల్లో కూడా ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. దీనివల్ల ఉద్యోగులు, విద్యార్థులు, వృద్ధులు, ఇతర ప్రజలు తమకు అనుకూలమైన సమయంలో ఆధార్ సేవలను పొందేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఖమ్మం ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం జిల్లాలో ఆధార్ సేవల బలోపేతానికి, పౌర కేంద్రిత డిజిటల్ సేవల విస్తరణకు మరో ముఖ్యమైన ముందడుగని మంత్రి అన్నారు. ప్రజలకు అవసరమైన గుర్తింపు సేవలను మరింత అందుబాటులోకి, సమర్ధవంతంగా, సౌకర్యవంతంగా అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, యు ఐ డి ఏ ఐ హైదరాబాద్ డైరెక్టర్ కె.ఎం. భారతి, అసిస్టెంట్ మేనేజర్ పి. రత్నాకర్, బీఎల్ఎస్ ఆధార్ సేవా కేంద్రం ప్రతినిధులు రీజినల్ మేనేజర్ కె. శ్రీనివాస్ కుమార్, క్లస్టర్ మేనేజర్ దుగ్గి హరినాథ్, ఆపరేషన్స్ మేనేజర్ పి. సురేష్ కుమార్, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ స్వామి నారాయణ ఇంటర్నేషనల్ స్కూల్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

రఘునాథపాలెం ప్రభాతవార్త ఆగస్టు 26:



మండల కేంద్రంలోనిజింకల తండా గ్రామ సమీపంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహాయ సహకారాలతో ఈరోజుశ్రీ స్వామి నారాయణ ఇంటర్నేషనల్ స్కూల్ భూమి పూజ మంత్రివర్యులు గౌరవనీయులు తుమ్మల గారిచే ప్రారంభించడం జరిగినది. ఈసందర్భంగా మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ ఎంతో విలువలతో కూడిన స్వామి నారాయణ ఇంటర్నేషనల్ స్కూల్ కు వేదమంత్రాల సాక్షి గా భూమి పూజ చేయటం చాలా సంతోషమని తెలియపరుస్తూ, చదువుకుంటున్న నేటి యువతకు మంచి భవిష్యత్తును, కుటుంబం పట్ల, సమాజం పట్ల, గౌరవాన్ని పెంచేలా విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయుటకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, మరియు శ్రీ స్వామినారాయణ్ స్కూల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు.. భూమి పూజ అనంతరం శ్రీ స్వామి నారాయణ్ స్కూల్ విద్యార్థులతో మాట్లాడి వాళ్ళ యోగక్షేమాలుతెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల. జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టి.ఎస్. శ్రీ స్వామి నారాయణ స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు..

## హార్వెస్ట్‌లో ఘనంగా ఓనం వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 26, ప్రభాత వార్త:



భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేస్తూ హార్వెస్ట్ పాఠశాలలో ఓనం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేరళ రాష్ట్రానికి చెందిన ఈ పంటల పండుగను పాఠశాల ఆవరణలో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. సంప్రదాయ కేరళ దుస్తుల్లో ముస్తాబై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ పి. రవిమారుత్ మాట్లాడుతూ,"ఓనం పండుగ కేరళ ప్రజల సాంస్కృతిక జీవన విధానాన్ని ప్రతిబింబించే ఒక గొప్ప పండుగ. ఇది ప్రకృతికి కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలోని ప్రతి ఒక్కరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే పండుగ అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. పార్వతీ రెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మదర్ థెరిసాకు త్రివేణి నివాళి

ఖమ్మం విద్యా విభాగం, ఆగస్టు 26 ప్రభాత వార్త :

మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకుని త్రివేణి స్కూల్స్, ఖమ్మం శాఖలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, మదర్ థెరిసా సేవా భావం, కరుణ, మానవత్వానికి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఆమె చూపిన సేవా మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, మదర్ థెరిసా జీవితంలోని దయ, సేవ, త్యాగం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సమాజంలో అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల పాల్గొని థెరిసా సేవలను స్మరించుకున్నారు.



## ఉద్యోగోన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.



ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిటి అర్మడ్ రిజర్వుడ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహస్తూ.. ఏఆర్ఎస్సై గా ఉద్యోగోన్నతి పొందికె. ఆదినారాయణ, షేక్. ఖాసీం సాహెబ్, ఏ .రామస్వామి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఉద్యోగోన్నతి సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి, మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. పోలీస్ శాఖలో ఉద్యోగోన్నతి అనేది బాధ్యతను మరింత పెంచుతుందని పేర్కొంటూ, నూతన హోదాకు అనుగుణంగా క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం: మాజీ మంత్రి పువ్వాడ

### కేసీఆర్ పాలనలోనే మహిళా సంక్షేమానికి పెద్దపీట

ఖమ్మం అర్బన్, ఆగస్టు 26(ప్రభాత వార్త )



మహిళా సమానత్వ దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళకు సమాన హక్కులు, సమాన అవకాశాలు, సమాన గౌరవం దక్కే సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మహిళా సమానత్వం అనేది కేవలం ఒక నినాదంగా కాకుండా ఆచరణలో కనిపించాల్సిన అంశమని అన్నారు. మహిళల సాధికారతతోనే ప్రతి కుటుంబం, సమాజం మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత కోసం అనేక పథకాలు అమలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాటలకే పరిమితం చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని ఆరోపించారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని, కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తామని, యువతులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తామని కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని, హామీల అమలులో స్పష్టత లేకపోవడం, పూర్తిగా విస్మరించిన నేపథ్యంలో మహిళలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు. గతంలో మహిళల సంక్షేమం, భద్రత, ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. మహిళలకు కేవలం పథకాలు ప్రకటించడం కాకుండా వాటిని సమర్థవంతంగా అమలు చేసి, వారి జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

## ఎఐవైఎఫ్ జిల్లా నూతన కమిటీ నియామకం

### సహాయ కార్యదర్శిగా గుండ్ల.అశోక్,

### ఉపాధ్యక్షుడిగా రావెళ్ళ.వాసు,కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక

.రఘునాథపాలెం ప్రభాతవార్త ఆగస్టు 26:



ఆగస్టు 21వ తేదీన చింతకాని మండలం కొదుమూరు గ్రామంలో జ్యోతి ఫంక్షన్ హాల్ లో జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్)ఖమ్మం జిల్లా 25వ మహాసభలో రఘునాథపాలెం మండలం నుండి నూతన జిల్లా సహాయ కార్యదర్శిగా గుండ్ల. అశోక్, ఉపాధ్యక్షుడిగా రావెళ్ళ.వాసు, కౌన్సిల్ సభ్యులుగా కంచం. గోపినాథ్, రేమల్లె. జైపాల్, బనోత్. పవన్, కురువెళ్ళ. శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారికి మండలంలోని సీపీఐ, ఎఐవైఎఫ్ నాయకులు, పలు పార్టీల నాయకులు, ప్రముఖులు, జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా సహాయ కార్యదర్శిగా గుండ్ల. అశోక్, ఉపాధ్యక్షుడిగా రావెళ్ళ. వాసు, కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మండలంలో ఎఐవైఎఫ్ యువజన సంఘంనీ బలోపేతం చేసేందుకు ఎన్నిక చేసిన ఎఐవైఎఫ్, సీపీఐ జిల్లా, మండల నాయకత్వానికి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి వారు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా మహాసభలో నిరుద్యోగుల, యువత, ప్రజా సమస్యలపై 17 రకాల తీర్మానాలు చేసి ఆమోదించడం జరిగిందని, ఆ తీర్మానాల అమలుకు జిల్లా, మండల స్థాయిలో భవిష్యత్ బలమైన పోరాటాలను రూపొందిస్తామని వారు తెలిపారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు, నిరుద్యోగులకు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరుద్యోగ యువత సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలనీ వారు పిలుపునిచ్చారు. ఎఐవైఎఫ్ పోరాటాలతో పాటు డ్రగ్స్, గంజాయి, ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, పాన్ పరాక్, మద్యపానం వంటి చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడుతుందని, బ్లడ్ డొనేషన్ క్యాంపులు, ఆదర్శ వివాహాలు, పేద ప్రజలకు సహాయం చేయడం వంటి అనేక సేవ, సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఈ కార్యక్రమాలలో యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయగలరని వారు కోరారు.




# మహమ్మద్ ప్రవక్త బోధనలు సమాజ హితానికి దిక్సూచి

## సేవా గుణమే సమాజానికి శ్రేయస్కరం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త:**

మహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి, కరుణ, సేవా మార్గాలు యావత్ మానవాళికి ఆచరణీయమని, ఆయన బోధనలు సమాజ హితానికి దిక్సూచిగా నిలుస్తాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. దైవ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదిన వేడుక ఖిమిలాద్ ఉన్ నభిఖి సందర్భంగా అంజుమన్ కమిటీ అధ్యక్షులు అమీర్ ఖాద్రి ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రభుత్వ



ప్రాంతీయ ఆసుపత్రిలో బుధవారం రోగులకు, పారిశుద్ధ్య కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలోనే నిజమైన సంతృప్తి, ఆధ్యాత్మికత దాగి ఉన్నాయన్నారు. సమాజంలో మత సామరస్యాన్ని, ఐక్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. పేదరికం, ఆకలి లేని సమసమాజ నిర్మాణం కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. అంజుమన్ కమిటీ రోగుల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్, మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా మోహన్, మైనార్టీ సంఘాల పెద్దలు, నాయకులు ఖాజా బాబా, ఎండి యూసుఫ్, గౌస్ మొయినుద్దీన్, షమ్మీద్దీన్, కార్పొరేటర్ దావూద్, విజయ్, చారి, గడ్డం సతీష్, ఇమ్రాన్, అజీజ్, ఎండి.జహీర్ అలీ, టీచర్ దస్తగిరి, జహీర్, షాహూద్ రజా, మెహబూబ్ ఖాద్రి, హాజీ రంజాన్ ఖాన్, జమాల్ జుబేద్ ఆలం, ఇర్ఫాన్ యాకూబ్, షబ్బీర్ పాల్గొన్నారు.



## మిలాద్ ఉన్ నబి సందర్భంగా పాల్వంచలో మహా అన్నదానం

**పాల్వంచ,ఆగస్టు 26,ప్రభాత వార్త:**

మానవసేవే మహమ్మద్ ప్రవక్త బోధన అనే సందేశంతో మిలాద్ ఉన్ నబి సందర్భంగా పాల్వంచలో మైనారిటీ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పాల్వంచ బస్టాండ్ సమీపంలో మైనారిటీ యూత్ అధ్యక్షుడు మాజీద్ ఖురేషి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని పాల్వంచ ఎస్సై తోట నాగరాజు ప్రారంభించారు.అనంతరం ప్రజలకు అన్నదానం చేసి భోజనాలు వడ్డించారు.ఈ సందర్భంగా మైనారిటీ యూత్ అధ్యక్షుడు మాజీద్ ఖురేషి మాట్లాడుతూ,ప్రేమ,శాంతి,సోదరభావం,మానవసేవ వంటి మహమ్మద్ ప్రవక్త బోధనలను సమాజానికి చేరువ చేయాలనే ఉద్దేశంతో సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.కులమతాలకు అతీతంగా పరస్పర ప్రేమ,సామరస్యంతో జీవించాలనే సందేశాన్ని మిలాద్ ఉన్ నబి పండుగ ద్వారా చాటుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కలీం,ఖాసిం బాబా,మజహర్,ఉస్మాన్ ఖాన్, హలీల్ ఖురేషి, ఆరిఫ్ ,హలీల్, మోలానా,జూపల్లి దుర్గాప్రసాద్, సంగ్లోత్ రంజిత్,అమీర్,షఫీతో పాటు మైనారిటీ యూత్ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధ్యాపకులు, సంస్థల నుంచి శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తుల ఆహ్వానం

### సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి. రాజేంద్ర ప్రసాద్

**కొత్తగూడెం, ఆగస్టు 26 ప్రభాతవార్త:**



సింగరేణి పరిధిలోని పాఠశాలలు, కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థుల విద్యా నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ తెలిపింది. పాఠశాల విద్యార్థులకు ఆంగ్లంలో చదవడం, రాయడం, మాట్లాడటం వంటి భాషా నైపుణ్యాలపై స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ, మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులకు జేఈఈ/నీట్ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణ అందించేందుకు ఆసక్తి, అర్హత, తగిన అనుభవం కలిగిన అధ్యాపకులు, ప్రముఖ విద్యా సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జనరల్ మేనేజర్ (పర్సనల్)/సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. పూర్తి వివరాలు, ధ్రువీకరణ పత్రాలతో కూడిన దరఖాస్తులను సెప్టెంబర్ 3, 2026లోపు కొత్తగూడెంలోని జనరల్ మేనేజర్ (పర్సనల్)/సెక్రటరీ, సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయంలో నేరుగా సమర్పించాలని సూచించారు. వివరాలకు 08744248843 నంబర్‌లో సంప్రదించవచ్చు.

## మాజీ సర్పంచ్ మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల

**పాల్వంచ టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త:**



పాల్వంచ మండలం పరిధిలోని ఉమ్మడి పాండురంగాపురం మాజీ సర్పంచ్ భూక్యా బిచ్చానాయక్ అనారోగ్యంతో మరణించారు. బుధవారం పాండురంగాపురం ఇల్లందుల పాడు తండాలోని ఆయన స్వగృహంలో భౌతికకాయానికి డి.సి.ఎం.ఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి, నివాళులర్పించారు. ఆయన కుమారుడు భూక్యా హతీరాం తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పాండు రంగాపురం తండా ఉప సర్పంచ్ మార్గం అంకయ్య, కాంగ్రెస్ నాయకులు ఆడెపు వెంకట్రామయ్య, అజ్మీరా జగదీశ్, తేజావత్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కోయగూడెం ఓసీ3పై కిషన్‌రెడ్డి సానుకూల స్పందన

### సింగరేణికి కేటాయించాలని ఏబికేఎంఎస్-బిఎంఎస్ విజ్ఞప్తి

**కొత్తగూడెం, ఆగస్టు 26 ప్రభాతవార్త:**



కోయగూడెం ఓసీ3 బొగ్గు బ్లాకును సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు కేటాయించే అంశంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబికేఎంఎస్-బిఎంఎస్) తెలిపింది. ఈ నెల 9న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి కోయగూడెం ఓసీ3 బ్లాకును సింగరేణికి కేటాయించాలని సంఘం తరఫున విజ్ఞప్తి చేసినట్లు ఏబికేఎంఎస్- బిఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సింగరేణి యాజమాన్యాన్ని వేలం ప్రక్రియలో పాల్గొనకుండా చేసి కోయగూడెం ఓసీ3 బ్లాకును ప్రైవేట్ సంస్థకు కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు అక్కడ బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కాలేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కేటాయింపును సమీక్షి ంచి, చట్టపరమైన విధానాల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుని బ్లాకును సింగరేణికి కేటాయించాలని కోరినట్లు తెలిపారు. సింగరేణి ప్రయోజనాలు, కార్మికుల ఉద్యోగ భద్రత, ఇల్లందు ప్రాంత అభివృద్ధి, బొగ్గు ఉత్పత్తి పెంపు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని తమ విజ్ఞప్తిపై కిషన్‌రెడ్డి సానుకూలంగా స్పందించి, ఈ అంశంపై అన్ని విధాలుగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారని మాధవ నాయక్ తెలిపారు. కేంద్ర మంత్రి సానుకూల స్పందన కార్మికుల్లో ఆశలు రేకెత్తించిందని, సింగరేణి ప్రయోజనాల కోసం చేసిన విజ్ఞప్తికి స్పందించిన కిషన్‌రెడ్డికి సింగరేణి కార్మికుల తరఫున ఏబికేఎంఎస్-బిఎంఎస్ హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మాధవ నాయక్ పేర్కొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా 'ఇరుముడి' సినిమా ప్రదర్శన

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త:**




గరీబుపేట హైస్కూల్, చిన్న స్కూల్‌కు చెందిన సుమారు 80 మంది విద్యార్థులను కసనబైన రామకృష్ణ, డాక్టర్ రామకృష్ణ తమ సొంత ఖర్చులతో ఉచితంగా 'ఇరుముడి' సినిమాకు తీసుకెళ్లారు. భక్తి అంశంతో పాటు కుటుంబ విలువలు, తల్లిదండ్రులతో పిల్లలు ఎలా మెలగాలి, కుటుంబ సభ్యుల మధ్య అనుబంధం ఎలా ఉండాలి అనే మంచి సందేశాన్ని ఈ చిత్రం అందిస్తుండటంతో విద్యార్థులకు సినిమా చూపించినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు వినోదంతో పాటు మంచి విలువలు, సామాజిక బాధ్యత, తల్లిదండ్రుల పట్ల గౌరవం వంటి అంశాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల కోసం తన సొంత ఖర్చులతో సినిమా ప్రదర్శనకు సహకరించిన ఆర్ఎంపీ డాక్టర్ కాసానబోయిన రామకృష్ణను పలువురు అభినందించారు. పిల్లలకు మంచి సందేశాన్ని అందించే కార్యక్రమాలకు ఇలాంటి ప్రోత్సాహం అవసరమని వారు పేర్కొన్నారు.

## జైత్రామ్ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటాం

**సుజాతనగర్, ఆగస్టు 26 ప్రభాతవార్త:**



విధి నిర్వహణలో మృతి చెందిన మున్సిపల్ కార్మికుడు భూక్య జైత్రామ్ కుటుంబానికి కార్పొరేషన్ అన్ని విధాలా అండగా ఉంటుందని కొత్తగూడెం నగర మేయర్ మూడ్ గణేష్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని 23వ డివిజన్, మంగపేట గ్రామంలో బుధవారం నిర్వహించిన కార్పొరేషన్ మల్టీపర్పస్ కార్మికుడు భూక్య జైత్రామ్ సంతాప సభలో ఆయన పాల్గొన్నారు. ఇటీవల గ్రామంలో విద్యుత్ దీపాలు అమర్చుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పడి తీవ్రంగా గాయపడిన జైత్రామ్, ఖమ్మం మమత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాతో కలిసి జైత్రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. జైత్రామ్ ఆకస్మిక మృతి కార్పొరేషన్‌కు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, నిబంధనల ప్రకారం వారసత్వ ఉద్యోగం, ఆర్థిక పరిహారం, రావాల్సిన ఇతర ప్రయోజనాలు త్వరితగతిన అందేలా ఇప్పటికే అధికారిక చర్యలు ప్రారంభించామని తెలిపారు. నివాళులర్పించిన వారిలో మండల నాయకులు భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, దారా శ్రీనివాస్ తదితరులు వున్నారు.

## ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా రమేష్, సతీష్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 26:**

ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా జూలూరుపాడు భగత్ సింగ్ కాలనీకి చెందిన బరగడ రమేష్, వెంగన్నపాలెం గ్రామానికి చెందిన సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన ఏఐవైఎఫ్ మండల మహాసభలో ఎన్నిక నిర్వహించారు. వీరితోపాటు మండల సహాయ కార్యదర్శులుగా చీమకుర్తి సంతోష్, అనుమల అశోక్, బోలేమియా, ఉపాధ్యక్షులుగా పదిమల రామకృష్ణ, నరేష్, రామనాథం,13 మంది కౌన్సిల్ సభ్యులు ఎన్నికయ్యారు.





# స్మార్ట్ రేషన్ కార్డు తో ప్రయోజనాలు ఎన్నో

**ఇల్లందులపాడు జిలుగుమడు గ్రామాలలో స్మార్ట్ కార్డుల పంపిణీ**

**పాల్గొన్న చైర్పర్సన్ సామినేని సుజాత, కౌన్సిలర్లు ఎన్నం కోటేశ్వరరావు దోర్నాల శిరీష రవి**

మధిర ఆగస్టు 26 ప్రభాతవార్త





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి లబ్ధిదారులకు అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల తో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత రామనాథం కౌన్సిలర్లు యన్నంకోటేశ్వరరావు దోర్నాల శిరీష రవి పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బుధవారం ఇల్లందుల పాడు జిలుగు మాడు గ్రామాలలో నిర్వహించారు. కౌన్సిలర్లతో పాటు స్థానిక నాయకులు గ్రామ పెద్దల సమక్షంలో కొనసాగిన ఈ కార్యక్రమంలో ఆ ప్రాంతాలలోని రేషన్ డీలర్లు కూడా పాల్గొన్నారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందించేందుకు రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నది అన్నారు. స్మార్ట్ కార్డుల ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో లబ్ధిదారులకు సముచిత న్యాయం జరిగేందుకు వీలుగా నిర్దేశించడం జరిగిందని అన్నారు. పెండింగ్లో ఉన్న సంక్షేమ పథకాల అమలుకు రేషన్ కార్డుల పంపిణీకి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇల్లందులపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు సామినేని రామనాథం, సూర్యదేవర కోటేశ్వరరావు,కోట డేవిడ్, టిడిపి నాయకులు చావా శివాజీ, వాసిరెడ్డి నాగేశ్వరరావు, చేకూరి లీలా ప్రసాద్,బిశివీ రంజిత, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి ,,జిలుగు మాడుగు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరువీధుల వెంకటేశ్వరరావు , డివిజన్ అధ్యక్షులు దోర్నాల నాగ మురళి కోరంపల్లి చంటి , జిపిఓలు వెంకటరమణి రేషన్ డీలర్ పాశం విజయమిహిలు, డ్వాక్రా గ్రూప్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆర్పీలు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శారీరిక విద్య ఉపాధ్యాయురాలుకి అరుదైన గౌరవం

**జాతీయస్థాయి కబడ్డీ రిఫరీగా భాగ్య ఎంపిక**

**పలువురు అభినందనలు**

చింతకాని ప్రభాత వార్త ఆగస్టు 26



శారీరిక విద్య ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఈ భాగ్యకు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది..చింతకాని మండలానికి చెందిన డాక్టర్ ని. భాగ్య జాతీయస్థాయి కబడ్డీ రిఫరీగా ఎంపికై ఖమ్మం జిల్లాతో పాటు చింతకాని మండలానికి గర్వకారణంగా నిలిచారు అమె ప్రస్తుతం జడ్పీహెచ్ఎస్ నేరడ పాఠశాలలో ఎస్ఏ గావిధులు నిర్వహిస్తున్నారు.ఆల్ ఇండియా కబడ్డీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి కబడ్డీ రిఫరీ ఎంపిక పరీక్షల ఫలితాలను ప్రకటించిన సంగతి తెలిసిందే.. ఈ ఫలితాల్లో డాక్టర్ ని. భాగ్య జాతీయస్థాయి కబడ్డీ రిఫరీగా అర్హత సాధించారు దీంతో ఇకపై జాతీయస్థాయిలో నిర్వహించే కబడ్డీ పోటీల్లో అధికారికంగా రిఫరీగా విధులు నిర్వహించే అవకాశం ఆమెకు లభించింది కబడ్డీ క్రీడపై ఉన్న ఆసక్తి, అనుభవంతో పాటు శారీరక విద్యా రంగంలో ఆమె చేసిన కృషి ఈ విజయానికి దోహదపడింది క్రీడాకారిణిగా, శారీరక విద్యా ఉపాధ్యాయురాలిగా, కబడ్డీ సాంకేతిక అధికారిగా ఆమెకు ఉన్న అనుభవం జాతీయస్థాయి రిఫరీగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడింది. జాతీయస్థాయి రిఫరీగా ఎంపిక కావడం ద్వారా మహిళలు క్రీడా రంగంలో క్రీడాకారిణిలుగానే కాకుండా సాంకేతిక అధికారులు, రిఫరీలుగా కూడా ఉన్నత స్థాయికి ఎదగగలరని డాక్టర్ ని. భాగ్య నిరూపించారు. ఆమె సాధించిన ఈ విజయం యువ క్రీడాకారులకు, ముఖ్యంగా బాలికలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని క్రీడాభిమానులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ క్రిస్టఫర్ డాక్టర్ ని. భాగ్యను ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయి కబడ్డీ రిఫరీగా ఎంపిక కావడం ఖమ్మం జిల్లాకు గర్వకారణమని, భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత అవకాశాలను అందిపుచ్చు కోవాలని ఆకాంక్షి ంచారు.డాక్టర్ ని. భాగ్య జాతీయస్థాయిలో కబడ్డీ పోటీలకు రిఫరీగా సేవలందిస్తూ క్రీడాభివృద్ధికి మరింతగా కృషి చేయాలని పలువురు క్రీడాకారులు, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

**-ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్**

గార్ల, ఆగష్టు 26, ప్రభాతవార్త:




కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కలిసికట్టుగా ఉద్యమించాలని ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్య దర్శి రేషపల్లి నవీన్ అన్నారు. మండల పరిధి మద్దివంచ గ్రామంలో మేదరమెట్ల గిరిప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించిన ఏఐటీయుసి మండల 3వ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తోందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కార్మిక సంక్షేమాన్ని పక్కనబెట్టి, యాజమాన్యాలకు లాభాలు చేకూర్చే విధంగా 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 కార్మిక కోడ్లను తీసుకురావడం దారుణమన్నారు. కార్మికులకు శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగ భద్రత లేకుండా చేసి, ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ఖి పేరుతో కాంట్రాక్ట్, క్యాజువల్ పద్ధతిని ప్రోత్సహించడం సరికాదన్నారు. 8 గంటల పనిదినాల చట్టాన్ని పక్కనబెట్టి, పని గంటలను 12 గంటలకు పెంచే కుట్రలు చేస్తుంది అని అన్నారు.కార్మికుల హక్కులను హరించే కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతీ కార్మికుడికి అండగా ఏఐటీయుసి ఎల్లప్పుడూ ఉంటుందని, కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు అయ్యేంత వరకు సుదీర్ఘ పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న,రాములు,శ్రీను, నాగరాజు, పూల్సింగ్, పుల్లయ్య,ప్రవీణ్, రాంబాబు,పాపారావు తదితరులు పాల్గొన్నారు.




## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**55 గ్రాముల గంజాయి స్వాధీనం**

**మరో వ్యక్తి కోసం పోలీసుల గాలింపు**

ముదిగొండ, ప్రభాతవార్త:

ముదిగొండ పోలీసులు గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి 55 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన ముదిగొండ మండలంలోని వీవీకే మినరల్స్ గ్రానైట్ ఫ్యాక్టరీ సమీపంలో చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. 25082026న సాయంత్రం 4 గంటల సమయంలో ముదిగొండ ఎస్సై జి. హరిత, ఏఎస్సై ఖాలీక్, హెచ్సీ వెంకన్న, పోలీస్ కానిస్టేబుళ్లు చిన్నా, రాజు, డ్రైవర్ కృష్ణలతో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వీవీకే మినరల్స్ గ్రానైట్ ఫ్యాక్టరీ సమీపంలో అనుమానాస్పదంగా కనిపించిన ఖమ్మం శ్రీనివాసనగర్కు చెందిన మునావత్ సురేష్ను పోలీసులు ప్రశ్నించారు.అతని వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించిన పోలీసులు సురేష్ను అదుపులోకి తీసుకుని విచారించగా, గోకినేపల్లికి చెందిన బొడ్డు నవీన్తో కలిసి గంజాయిని విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. దీంతో సురేష్ వద్ద ఉన్న 55 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఎస్సై జి. హరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడు మునావత్ సురేష్ను కోర్టులో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్కు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఎస్సై టి. అశోక్ దర్యాప్తు చేస్తున్నారు. మరో నిందితుడిగా పేర్కొన్న బొడ్డు నవీన్ కోసం పోలీసులు గాలింపు కొనసాగిస్తున్నారు.

## ఉప్పల సోమన్న కుటుంబానికి బీఆర్ఎస్ సర్పంచుల ఆర్థిక చేయూత

మరిపెడ,ఆగస్టు26,ప్రభాతవార్త:

మరిపెడ మండలం వెంకంపహాడ్ గ్రామ సర్పంచ్ ఉప్పల సోమన్న (32) ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని మండల బీఆర్ఎస్ సర్పంచుల బృందం పరామర్శించి అండగా నిలిచింది. సోమన్న మృతి పట్ల సర్పంచులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమన్న కుటుంబ సభ్యులను కలిసి వారి దుఃఖంలో పాలుపంచుకున్న సర్పంచులు కుటుంబ పరిస్థితిని తెలుసుకున్నారు. తమ వంతు బాధ్యతగా రూ.51 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. భవిష్యత్తులోనూ కుటుంబానికి తమ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు బాల్య తండా సర్పంచ్ కాలు నాయక్, ఎల్లంపేట సర్పంచ్ గండి రాధమ్మ పరమేశ్వర్, గుండెపుడి సర్పంచ్ లకావత్ రవి కుమార్, బీచ్రాజ్పల్లి సర్పంచ్ జర్పుల పద్మ బద్రు నాయక్, బావోజీగూడెం సర్పంచ్ భూక్య శంకర్, గాలివారిగూడెం సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి, స్టేజి తండా సర్పంచ్ బానోత్ అమ్మి భీమా నాయక్, తండా ధర్మారం సర్పంచ్ గుగులోత్ బాబు నాయక్, సోమ్ల తండా సర్పంచ్ భూక్య బాయి రాజేందర్, ఎల్లారిగూడెం సర్పంచ్ బానోత్ శాంతి మల్సూర్ నాయక్, కొత్త తండా సర్పంచ్ తేజావత్ బాలాజీ నాయక్, వీరారం సర్పంచ్ గుండె రాములు, ఉల్లెపల్లి సర్పంచ్ నవిలె కళమ్మ వెంకన్న, భూక్య తండా సర్పంచ్ బోడ మంగణి శంకర్తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ల ఆకస్మిక తనిఖీ

బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు26:

మండలానికి చెందిన రెండు 108 అంబు లెన్సులను ఆడిటర్లు వెంకటే శ్వర్లు, ఫకీర్ దాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా 108 అంబులెన్సు అత్యవసర సేవల పనితీరును అంబు లెన్స్లో అందుబాటులో ఉన్న మెడిసిన్స్, పరికరాలు పనితీరును అడిగి తెలుసుకు న్నారు. అలాగే వాహనాల మెంటేనేన్స్ అంబులెన్స్ నిర్వహణకు సంబంధించిన వివరాలను ఫైలెట్లను,ఈఎంటిని అడిగి తెలుసుకున్నా రు.ఈఎంటి లకు అత్యవసర పరిస్థితులలో మరింత సమర్థంగా సేవలు అందించాలని సూచించారు. ఆడిటర్ తో పాటు మహబూబాబాద్ జిల్లా మేనేజర్ బత్తిని మహేష్,ఫైలెట్ ఉపేందర్,రాంబాబు,ఈఎంటిలు సాయి,చందు,నవీన్ పాల్గొన్నారు.

## వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే బీఆర్ఎస్ నాయకులపై అవాకులు చవాకులు



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 26:**
కాంగ్రెస్ నాయకులు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే బీఆర్ఎస్ నాయకులపై అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని మణుగూరు మండల బీఆర్ ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. బుధవారం మణుగూరు పట్టణంలోని వేణు ఫంక్షన్ హాల్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలులో విఫలమవడమే కాకుండా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల అమలుపై కుట్రలు పన్నుతోందని దీనికి నిరసనగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో ఈ నెల 24న చేపట్టిన భారీ ర్యాలీకి వచ్చిన ప్రజాదరణను చూసి కాంగ్రెస్ ఓర్వలేకపోతోందన్నారు.కాంగ్రెస్ నాయకుల అక్రమ ఆస్తుల సవాల్‌పై స్పందిస్తూ, రేగా కాంతారావు ప్రజాక్షేత్రంలో సవాల్ విసిరితే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమాధానం చెప్పలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ప్రశ్నించే గొంతులను వ్యక్తిగత దూషణలతో నొక్కేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. మైకుల ముందు పోజులు ఇవ్వడం మాని, ముందుగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని హితవు పలికారు. ధైర్యముంటే తమ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు అక్కి నరసింహారావు, తడికమళ్ల ప్రభుదాస్, వేర్పుల సురేష్, సర్పంచ్‌లు మడి స్వరూప, కొమరం జంపేశ్వరి, అలాగే బొగ్గం రజిత, జావిద్ పాషా, సకిని బాబూరావు, కా టబోయిన సుజాత, పెనుగొండ మహేష్, మేకల సుప్రియ, మేకల జోష్నా, వావిలాల నర్సయ్య, పొదుతూరి విక్రమ్, కారం నరసింహారావు, చందా నాగేశ్వరరావు, బుద్దుల ప్రసాద్, గుండారపు మురళి, మందారి సతీష్, ఉప్పాక సత్యనారాయణ, అప్పయ్య, వనమాల రాంబాబు, నాగారపు సతీష్, ముత్యం రమేష్, రావులపల్లి వెంకటేష్, ఆవుల శ్రీనివాస్, వేర్పుల శంకర్,దేగల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన బీటీపీఎస్ లోకల్ కాంట్రాక్టర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 26:**
భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్)లోని కాంట్రాక్టు పనుల విలీనం, కార్పొరేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని స్థానిక కాంట్రాక్టర్లు కోరారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎంపీ బలరాం నాయక్ నాయకత్వంలో కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం హైదరాబాద్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా బీటీపీఎస్ నిర్మాణ సమయంలో పీసా చట్టం ప్రకారం స్థానికులకు 100 శాతం ఉపాధి, కాంట్రాక్టు పనులు ఇస్తామని ఇచ్చిన హామీలను జెన్కో యాజమాన్యం విస్మరించి, పనులను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే కుట్ర చేస్తోందని



ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రులు తక్షణమే జెన్కో సీఎండీతో ఫోన్లో మాట్లాడి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, మంత్రులు, ప్రజాప్రతినిధుల స్పందన పట్ల స్థానిక కాంట్రాక్టర్ల అసోసియేషన్ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.




## డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 26:**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీ కే ఓసీ2 డీప్‌సైడ్ బ్లాక్ సింగరేణి సంస్థకు దక్కేలా కృషి చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం హైదరాబాద్ లోని ప్రజాభవన్ నందు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్కను శాలువాతో సత్కరించి, భద్రాచలం రామయ్య ప్రసాదాన్ని అందజేశారు.డీప్‌సైడ్ బ్లాక్ సింగరేణి పరిధిలోకి రావడం వల్ల మణుగూరు ప్రాంతంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, కార్మిక కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని,. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధికి ఈ నిర్ణయం ఎంతో తోడ్పడుతుందని ఆయన ఎమ్మెల్యే పాయం తెలిపారు.

## పినపాకలో రోడ్లు,వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి



**మణుగూరు,ప్రభాతవార్త, ఆగస్టు26:**
పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిధులు మంజూరు చేసి, రోడ్లు, వంతెనల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు ఇవ్వాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను కోరారు.ఆయన బుధవారం హైదరాబాద్ లో మంత్రిని కలిసి మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు, కరకగూడెం, పినపాక, అల్లపల్లి, గుండాల మండలాల్లో బీటీ రోడ్లు, హైలెవల్ వంతెనల నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.పినపాక నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి రవాణా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం తెలిపారు.

## నోరు అదుపులో పెట్టుకోవాలి

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు26:**



బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుపై చేస్తున్న అనవసర విమర్శలను మానుకోవాలని, నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన బుద్ధి చెప్తామని మణుగూరు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు హెచ్చరించారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల, పట్టణ అధ్యక్షులు బర్ల శ్వేతన్, పొదుతూరి రవి మాట్లాడారుమాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుతో పాటు బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని, కాంగ్రెస్ నాయకులపై మళ్లీ విమర్శలు చేస్తే వారి అక్రమాల చిట్టాను ప్రజల ముందు పెడతామని అన్నారు. నియోజకవర్గంలో నీతి, నిజాయితీకి మారుపేరుగా ఉన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుపై వ్యాఖ్యలు చేసే అర్హత బీ ఆర్ ఎస్ నేతలకు లేదన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వైపు నిలబడి బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పినా ఇంకా భ్రమలోనే బతుకుతున్నారని ఎద్దేవా చేశారు.ఈ సమావేశంలో కూనవరం ఉపసర్పంచ్ కోటం మనోజ్ కుమార్, పొదుతూరి నానాజీ, మెరుగు రుక్నారావు, పొదుతూరి నందు, ప్రసాద్, రవి పాల్గొన్నారు.

## వచ్చే నెల 1న ఛలో కొత్తగూడెం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 26:**సింగరేణి సంస్థ



మణుగూరు ఏరియా కొండాపురం సి.ఎస్.పి, రైల్వే సైడింగ్‌లో బుధవారం ఇఫ్టు ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇఫ్టు జిల్లా ప్రధాన కార్యదర్శి జే. సీతారామయ్య మాట్లాడుతూ, సమాన పనికి సమాన వేతనం చట్టాలను అమలు చేయాలని మరియు 2013 నుండి బకాయి ఉన్న హై పవర్ కమిటీ వేతనాలను సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 1న ఉదయం 10 గంటలకు కొత్తగూడెం సీ ఈ ఆర్ క్లబ్‌లో నిర్వహించే చలో కొత్తగూడెం అసంఘటిత రంగ కార్మికుల సదస్సుకు కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాదినేని వెంకటేశ్వరరావు, కన్నెగంటి రవి, ఎం. శ్రీనివాస్, ఎస్.డి. నాసర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం పంచాయితీలో కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు26:**
అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న వర్షాకాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా గ్రామపంచాయతీ ప్రత్యేక చొరవ తీసుకుంది. అశ్వాపురం నుండి మొండికుంట వయా గొందిగూడెం మీదుగా వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణం అనంతరం రోడ్డు వెంబడి ఉన్న కచ్చా డ్రైన్లు పూర్తిగా దెబ్బతినడంతో, వర్షాకాలంలో వర్షపు నీరు సక్రమంగా వెళ్లే మార్గం లేక ఇళ్ల పరిసరాలు,రోడ్లపై నీరు నిలిచిపోతుంది.దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటంతో పాటు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ వద్ద నిధులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోయినప్పటికీ, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక చొరవ తీసుకుని దాదాపు 15 కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నామని సర్పంచ్ బానోత్ సదర్ లాల్ తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామపంచాయతీ పనిచేస్తుందని ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుల్లూరి ప్రకాష్ రావు,వార్డు సభ్యులు వేములపల్లి హంసిత,చింతల అనుపమ,కాంట్రాక్టర్ సంజీవ రెడ్డి,పంచాయతీ సెక్రటరీ యాకుబ్,గ్రామ పెద్దలువేములపల్లి రమేష్ పాల్గొన్నారు



## మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే పాయం కృతజ్ఞతలు

**మణుగూరు,ప్రభాతవార్త, ఆగస్టు26:**



పినపాక నియోజకవర్గ అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) కింద రూ.70 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)కు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి భద్రాద్రి రామయ్య ప్రసాదం, శాలువాతో సత్కరించారు.,పినపాక సమగ్ర అభివృద్ధికి భవిష్యత్తులోనూ ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరినట్లు తెలిపారు.




# ప్రజా పాలన పేరుతో నయవంచక పాలన సాగిస్తున్న కాంగ్రెస్ : బి ఆర్ ఎస్

**మీ తాటకు చప్పులకు భయపడే ప్రసక్తే లేదు. సమయం వచ్చినప్పుడే అందరి లెక్కలు తేలుస్తాం. మా పాలన అభివృద్ధి పై మీ పాలన అభివృద్ధి పై గుండాల బొడ్రాయి సెంటర్లో చర్చకు సిద్ధమా...**



గుండాల ఆగస్టు 26 ప్రభాతవార్త :

ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నయవంచక పాలనను కొనసాగిస్తుందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెల్లం భాస్కర్, మోకాళ్ళ వీరస్వామి, గడ్డం వీరన్న లు ఆరోపించారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ నాయకులపై తప్పుడు కేసులు పెడుతూ నాయకులను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. అందులో భాగంగానే పినపాక మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు పై తప్పుడు కేసులు మోపిన హైకోర్టులో కేసు నిలవలేదని అన్నారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పును గౌరవించాలని సూచించారు. రేగ కాంతారావు తన ఆస్తులు అక్రమంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు పదేపదే వాదిస్తున్న సమయంలో తన అక్రమ ఆస్తులు నిరూపించాలని మణుగూరు అంబేద్కర్ సెంటర్ వద్ద వేచి ఉన్న అక్కడికి వచ్చి నిరూపించలేని పార్టీ నాయకులు మండల కేంద్రాల్లో ప్రెస్ మీట్ పెట్టి జబ్బలు చరుచుకున్నారని ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో 10 సంవత్సరాల ప్రభుత్వం ఉన్న ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను ఇబ్బందులకు గురి చేయలేదని అన్నారు. ఆరోజు మేము కన్నెర్ర చేసి ఉంటే మండలంలో ఉన్న ఏ కాంగ్రెస్ కార్యకర్త ఇండ్లలో నిద్రపోయేవారు కాదని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వంలో మీరే ఉన్నారు ముఖ్యమంత్రి మీరే, రాష్ట్ర మంత్రులు మీరే ప్రభుత్వ యంత్రాంగం కూడా మీ చేతుల్లోనే ఉంది కదా రేగ కాంతారావు అక్రమ సంపాదన అక్రమ ఆస్తులు ఏమైనా ఉంటే అధికారులు జప్తు చేయాలి కదా అలా చేతకాక తప్పుడు కథనాలను తప్పుడు కథలను ఎందుకు సృష్టిస్తున్నారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని బూటకపు హామీలతో గద్దెనెక్కి మాయమాటలతో కాలయాపన చేస్తే రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తప్ప అక్రమ కేసులు తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని కోరారు. ఇప్పటికైనా గుండాల మండల కేంద్రంలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో రేగా కాంతారావు చేసిన అభివృద్ధిపై ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రస్తుతం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని వారు సవాలు విసిరారు. ఇప్పటికైనా మీ ప్రభుత్వం మీ నాయకులు అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి టి రాము, యువజన విభాగం అధ్యక్షులు సయ్యద్ అజ్జు, కుంట సుధాకర్, తాటి కృష్ణ, పాంబోయిన సుధాకర్, బాల్య రాము, బొమ్మెర్ల శ్రీను, బొమ్మెర రవి, బొమ్మెర్ల పద్మారావు, బొమ్మెర్ల సతీష్, దాన సరి భాస్కర్, భూక్యా బాలు,గుగులోతు కాలు, గుగులోతు రవి, బొమ్మెర్ల శ్రీకాంత్, బొమ్మెర కృష్ణ, మహిళ మండల నాయకురాలు భూపెల్లి లలిత, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల హామీని నిలబెట్టాలి

### అంబేద్కర్ అభయహస్తం వెంటనే అమలు చేయాలి

ఇల్లందు, ఆగస్ట్ 26, ప్రభాతవార్త:




కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ లో భాగంగా అంబేద్కర్ అభయహస్తాన్ని వెంటనే అమలు చేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేవెళ్ల డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ మాటా ఇచ్చిన అంబేద్కర్ అభయహస్తం రూ. 12 లక్షలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో ఈ పథకానికి సంబంధించి నిధులు విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సుమారుగా 3 ఏళ్ళు కావస్తున్న దళితుల అభివృద్ధికి సహకరించలేదని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి అంబేద్కర్ అభయ హస్తం నిధులు కేటాయించని పక్షంలో రాష్ట్రంలోనే 33 జిల్లాలలో నిరసన దీక్షలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదిగ హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిగా మునుగులేటి వీరస్వామి మాదిగ, రాష్ట్ర కార్యదర్శిగా మంద కుమార్ లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కన్వీనర్ కొండ్రు రాంబాబు, నాయకులు చిర్ర ఉపేందర్, రాజలింగం, రవి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

కలెక్టరేట్ ఆగస్టు 26: (ప్రభాతవార్త)

బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. జూన్, 2026తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి బ్యాంకర్ల పనితీరును సమీక్షి ంచడానికి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా స్థాయి కన్సల్టేటివ్ కమిటీ (డిసిసి) మరియు జిల్లా స్థాయి సమీక్షా కమిటీ (డి ఎల్ ఆర్ సి) సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డ్ (కే సి సి) రుణాలు ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలు, ప్రాధాన్యత రంగాలు ఎంఎస్ఎంఈ, గృహనిర్మాణ రుణాలు, విద్యా రుణాలు, పునరుత్పాదక ఇంధన రుణాలు, ప్రభుత్వ రాయితీ పథకాలు పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, పీఎం విశ్వకర్మ రుణాల లక్ష్యాలు, సాధించిన ప్రగతిని బ్యాంకుల వారీగా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ దరఖాస్తులను వెంటనే అర్హులైన రైతులకు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. మహిళా సంఘాల రుణాలకు సంబంధించి ఎన్పీఏ తగ్గించే దిశగా బ్యాంకర్లు, డీఆర్డీఏ, మెప్మా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఎస్ హెచ్ జీ రుణాలను తక్షణమే పంపిణీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముజాహిద్, మెప్మా పీడీ నళిని, డీపీఎం అంజనేయులు, ఆర్బీఐ ఎల్డీఓ వెన్న శ్రీనివాస్, నాబార్డ్ డీడీఎం సుజిత్, ఎల్డీఎం ఎ. రవిప్రసాద్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆస్తులపై కాదు అభివృద్ధిపై చర్చించండి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొడియం బాలరాజు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు26:



పినపాక నియోజకవర్గంలో తీవ్ర సమస్యలు రాజ్యమేలుతుంటే, వాటిని పక్కనబెట్టి తాజా, మాజీ శాసన సభ్యులు ఆస్తుల పంచాయతీతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొడియం బాలరాజు బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించాల్సింది పోయి, వ్యక్తిగత విషయాలతో రోడ్డెక్కడం విడ్డూరంగా ఉందన్నారు. ఇరువురు నాయకులు ఇప్పటికైనా వారి వ్యక్తిగత విషయాలు పక్కనబెట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సంక్షేమానికి, ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను నియోజకవర్గంలో సక్రమంగా ఉపయోగించడం లేదని, ప్రజాసమస్యల పరిష్కారానికి వచ్చే నెల మొదటి వారం నుండి బీజేపీ ఆధ్వర్యంలో వరుస ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత పోలీస్ కోచింగ్ మణుగూరు సిఐ పాటి నాగబాబు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు26



:పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న మణుగూరు పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ, ఉచిత వసతి కల్పించనున్నట్లు మణుగూరు సీఐ పాటి నాగబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనల మేరకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు ఫారమును భర్తీ చేసి, ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు మణుగూరు పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న వారికి సెప్టెంబర్ 6న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని, అందులో అర్హత సాధించిన వారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ అందిస్తామని స్పష్టం చేశారు. స్థానిక యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

## భూముల నిషేధిత జాబితా పేరుతో ప్రభుత్వం దోపిడి పై ప్రజలకు సమాధానం చెప్పాలి

ఖమ్మం అర్బన్,ఆగస్టు 26(ప్రభాత వార్త )

తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో టిడిపి నేత కొండబాల కర్ణాకర్ మాట్లాడుతూ నిషేధిత భూముల జాబితా విషయమై సీఎం రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎన్ని భూములు నిషేధిత జాబితాలో పెట్టారు మేము ఎన్ని భూములు పెట్టాము అని మాట్లాడటాన్ని తెలుగుదేశంపార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు, 22ఎ నిబంధన ఏమిటి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో భూముల జాబితా లేదా వ్యవస్థ పుట్టిన దగ్గర నుండి భూముల జాబితా ఉంటుంది కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎవరికి వారు పోటీలు పడి కొత్తగా భూములను నిషేధిత జాబితాలో పెట్టడమేమిటిని ప్రశ్నించారు, కావాలని భూములను నిషేధిత జాబితాలో పెట్టి ఆ తర్వాత భూయజమానులను బెదిరించి డబ్బులు వసూలు చేయడానికేనని కాంగ్రెస్ బిఆర్ఎస్ పాలక ప్రతిపక్షాలు ధన దాహంతో ఆడుతున్న ఈ నాటకాన్ని ఇప్పటికైనా కట్టిపెట్టాలని తెలుగుదేశంపార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు,ఈ మొత్తం వ్యవహారాన్ని ప్రజలు గమనిస్తున్నారని సామాన్య ప్రజల నుంచి ప్రభుత్వం దోపిడి పై బిజెపి పట్టించుకోవడం లేదు అంటే బిజెపి తో సహా మూడు పార్టీలు ప్రజల కోసం కాకుండా అధికారం కోసం మాత్రమే పనిచేస్తున్నాయని ఈ విషయాన్ని ప్రజాక్షేత్రంలో తెలుగుదేశంపార్టీ తరపున ఎండగడతామని అన్నారు, ఈ సమావేశంలో లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, మాజీ సొసైటీ చైర్మన్ గడిపూడి వెంకటేశ్వర్లు, కర్నాటి అశ్విని కుమార్, నల్లమోతు సత్యనారాయణ, కామినేని శ్రీనివాసరావు పరిటాల నాగార్జున మల్లెంపాటి లహరిన్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త: పేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇళ్లు సాకారం చేస్తున్నాయని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం మండలంలో ఎమ్మెల్యే జారె వివిధ గ్రామాలలో పర్యటించారు. మండలంలోని జగ్గారం గ్రామంలో కూరం నాగరాజుకి దివ్యాంగుల కోసం ప్రభుత్వం అందిస్తున్న బ్యాటరీతో చార్జింగ్ చేసుకుని నడిచే నాలుగు చక్రాల వాహనాన్ని వారి చేతుల మీదుగా అందజేశారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం



అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం పట్వారిగూడెం గ్రామంలో శ్రీరాముల శ్రీనివాసాచారి నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులను అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. అనంతరం బాలరాజుగూడెం గ్రామంలో కుర్సం వారి వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.




## నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త: పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమౌతున్న నిరుద్యోగ యువతీ, యువకులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ సూచనల మేరకు ఉచిత శిక్షణ, ఉచిత వసతి కల్పించడం జరుగుతుందని ఎసఐ యయాతి రాజు పేర్కొన్నారు. బుధవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ త్వరలో వెలువడనున్న పోలీస్ రిక్రూట్మెంట్లో కానిస్టేబుల్, ఎసఐ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ఈ ఉచిత శిక్షన ఉంటుందని ఈ సదవకాశాన్ని పొందదలచిన అభ్యర్థులు దరఖాస్తు ఫారమ్ను పూర్తిగా నింపి ఈ నెల 30 సాయంత్రంలోపు అశ్వారావుపేట పోలీస్ స్టేషన్లో సమర్పించాలన్నారు. అభ్యర్థులందరికీ సెప్టెంబర్ 6వ తేదీన ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఈ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు ఉచిత రెసిడెన్షియల్ సౌకర్యంలి కల్పించి, పోలీస్ పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా శిక్షణ అందించబడునని అన్నారు. కావున స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులందరూ ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవలసిందిగా కోరారు.

## ప్రజా నాయకుడుకి గ్రామస్తుల ఘన నివాళి

పాల్వంచ, ఆగస్టు 26, ప్రభాత వార్త:



ప్రజా సేవనే లక్ష్యంగా చేసుకుని గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన మాజీ ఉమ్మడి గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా బిచ్చాకు గ్రామస్తులు ఘన నివాళులు అర్పించారు. ఉమ్మడి గ్రామపంచాయతీ సర్పంచ్గా పనిచేసిన కాలంలో ప్రస్తుతం ఐదు గ్రామపంచాయతీలుగా విభజించబడిన ప్రాంత ప్రజలందరికీ కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా సేవలు అందించిన నాయకుడిగా భూక్యా బిచ్చా గుర్తింపు పొందారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారు. మండల స్థాయిలో ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రతి సమస్యపై పోరాట స్ఫూర్తితో ముందుకు సాగిన నాయకుడిగా ఆయనను పలువురు కొనియాడారు. ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, గ్రామస్తులు ఘనంగా నివాళులర్పించి, ఆయన ఆశయాలను కొనసాగించాలని సంకల్పించారు.

## నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలం

### సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 26:



నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు ఆరోపించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఎఐవైఎఫ్ మండల మహాసభ భీమకుర్తి సంతోష్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాశ్వత ఉద్యోగాల భర్తీపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. వివిధ శాఖల్లో భారీ సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ నియామకాలు సకాలంలో చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, ఔట్సోర్సింగ్ విధానాల వల్ల శాశ్వత ఉద్యోగ అవకాశాలు తగ్గి యువత భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రభుత్వాలు ఉద్యోగ కల్పనను హక్కుగా కాకుండా ఎన్నికల హామీలకే పరిమితం చేస్తున్నాయని ఆరోపించారు. ఉపాధి అవకాశాలను పెంచే పరిశ్రమలను ఏర్పాటు చేయడం, ప్రభుత్వ ఖాళీలను వెంటనే భర్తీ చేయడం, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చాంద్ పాషా, యాసా రోశయ్య, గుగులోత్ వంశీ, బరగడ రమేష్, బోలె మియా, సతీష్, వెంకటేశ్వర్లు, సురేష్, నరేష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## అడవిలో ఎలుగుబంటి దాడి

### వ్యక్తికి గాయాలు

రుద్రంపూర్, ఆగస్టు 26 ప్రభాతవార్త: చుంచుపల్లి మండలం చంద్రుకుంట గ్రామ సమీపంలో ఎలుగుబంటి దాడిలో ఓ వ్యక్తి గాయపడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెనగడప అటవీ రేంజ్ పరిధిలోని పెనగడప సెక్షన్ సత్తెంపేట బీట్లోని కంపార్ట్మెంట్ నంబర్ 19లో సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. పెనగడప, చంద్రకుంట గ్రామాల సమీపంలోని గొత్తికోయ నివాస ప్రాంతానికి చెందిన మడకం సింగయ్య సోమవారం అడవిలోకి వెళ్లిన సమయంలో అకస్మాత్తుగా ఎలుగుబంటి దాడి చేసినట్లు అటవీ అధికారులు తెలిపారు. ఈ దాడిలో సింగయ్యకు గాయాలు కాగా, సమాచారం అందుకున్న అటవీ సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఆయనకు ప్రాథమిక చికిత్స అందించే చర్యలు చేపట్టారు. అనంతరం అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. సింగయ్యకు సకాలంలో వైద్యం అందడంతో ప్రాణాపాయం తప్పిందని అధికారులు తెలిపారు.

**అడవికి వెళ్లొద్దు.. అప్రమత్తంగా ఉండండి**

అటవీ ప్రాంతాలకు సమీపంలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు సూచించారు. అత్యవసరం కాని పరిస్థితుల్లో అడవిలోకి వెళ్లవద్దని, ముఖ్యంగా ఒంటరిగా అడవిలో సంచరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

## ఘనంగా మదర్ థెరిసా జయంతి వేడుకలు

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 26



:అశ్వాపురం మండల కేంద్రం లోని మదర్ థెరిసా ఆశ్రమంలో మదర్ థెరిసా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పినపాక నియోజకవర్గ మాల జన సమితి అధ్యక్షులు చెట్టి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. పతి ఒక్కరూ మదర్ థెరిసా సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని, ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా ఆశ్రమ నిర్వాహకులు సిస్టర్ మార్త, సిస్టర్ మినోతి, కరకపల్లి డేవిడ్, షేక్ షారుక్, ఉండేటి రాజేష్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత పోలీస్ కోచింగ్

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 26: పోలీస్ రిక్రూట్మెంట్లో ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న అశ్వాపురం మండల పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ, ఉచిత వసతి కల్పించనున్నట్లు అశ్వాపురం సీఐ చిలువేరు ఎల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనల మేరకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు ఫారమ్ను భర్తీ చేసి, ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు అశ్వాపురం పోలీస్ స్టేషన్లో సమర్పించాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న వారికి సెప్టెంబర్ 6న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని, అందులో అర్హత సాధించిన వారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ అందిస్తామని స్పష్టం చేశారు. స్థానిక యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:



మండలానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యం కాగా పోలీస్లు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నారంవారిగూడెం కాలనీ బురుగు గుంపుకి చెందిన మేడి నర్సింహారావు పామాయిల్ గెలల కటింగ్ కూలి పనిచేసుకొని జీవిస్తుండగా ఈనెల 11న కుటుంబ కలహాల నేపథ్యంలో ఇంటినుండి బయటకు వెళ్ళి తిరిగిరాలేదు. అప్పటి నుండి అతనికోసం బంధువుల ఇళ్లల్లో, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకి లభ్యం కాకపోవడంతో భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు పోలీస్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:



మండల కేంద్రం అశ్వారావుపేట పట్టణంలో బుధవారం జరిగిన రోడ్డుప్రమాదంలో వ్యక్తికి గాయాలు అయ్యాయి. స్థానిక భద్రాచలం రోడ్లో యుటర్న్ తీసుకుంటున్న ట్రాక్టర్ను బైక్పై వస్తున్న వ్యక్తి అదుపుతప్పి ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయమైంది. వెంటనే స్థానికులు అతన్ని ఆటోలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## కేరళ ఓనం పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు

పాల్వంచ టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త:



కేరళ రాష్ట్రంలో చింగం (ఆగష్టు సెప్టెంబర్) అనే మలయాళ నెలలో జరుపుకునే పర్వదినమైన ఓనం పండుగ సందర్భంగా పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ పూజారి బృందావనం నర్సింహా మూర్తి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి ప్రత్యేక అభిషేకాలు, గణపతి హోమం వంటి పూజలు చేశారు. పూజల్లో పాల్వంచ డి.సి.ఎం.ఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. అన్న దానం కార్యక్రమాన్ని ప్రారంభించిన అయ్యప్పదేవాలయం కమిటీ ఛైర్మన్ కొత్వాల. ఈ సందర్భంగా పూజలకు వచ్చిన భక్తులకు, మహిళలకు అన్నదానం కార్యక్రమాన్ని దేవస్థానం కమిటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు కనగాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి ఇరువర్గాల ఘర్షణ కేసు నమోదు

### విచారణ చేపట్టిన వైరా పోలీసులు

*వైరా రూరల్ ఆగస్టు 26 (ప్రభాతవార్త)*

ఇరు వర్గాల ఫిర్యాదులపై కేసు నమోదు వైరా మండలంలోని తాటిపూడి గ్రామానికి చెందిన పిడియాల గోపి అనే యువకుడ్ని అదే గ్రామానికి చెందిన నారపోగు హుస్సేను, నారపోగు ప్రశాంతు మరియు కుటుంబ సభ్యులు మొత్తం ఏడుగురు అకారణంగా తన ఇంటికి వచ్చి తెల్లవారుజామున రెండు గంటల సమయంలో దాడి చేసి తన మోటార్ బైక్ ను డామేజ్ చేయడమే కాకుండా, తనపై కత్తిపీటతో దాడి చేసేందుకు ప్రయత్నించి విచక్షణ రహితంగా చేతులతో కర్రలతో దాడి చేశారని. పెట్రోల్ చల్లి చంపేందుకు ప్రయత్నం చేశారని వీరి దాడి వలన నా కుమారుడి మొఖం మీద రక్తపు గాయాలయాయని. నా కుమారుడు పై దాడి చేసిన పై ఏడుగురిపై తగిన చర్యలు తీసుకోవాలని పిడియాల గోపి తల్లి పిడియాల కళావతి ఫిర్యాదు మేరకు ఏడుగురుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయాలని. అదేవిధంగా తాటిపూడి గ్రామానికి చెందినటువంటి పిడియాల గోపి వయసు 26 మంగళవారం రాత్రి సుమారు 12 గంటల సమయంలో తన ఇంటిలోకి ప్రవేశించి తనపై అసభ్యకరంగా ప్రవర్తించాడని. ప్రతిఘటించడంతో తనపై దాడి చేసి గాయపరిచారని తన కేకలు విని తన భర్త హుస్సేన్ బయటికి రాగా అతనిపై కూడా గోపి దాడి చేసి పారిపోయాడని తన ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి తనతో అసభ్యకరంగా ప్రవర్తించిన పీడియాల గోపి పై చర్యలు తీసుకోవాలని నారాపోగు మరియమ్మ ఫిర్యాదు చేశారు. ఇరు వర్గాల ఫిర్యాదుల మేరకు నేర స్థలాన్ని సందర్శించి కేసులు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు వైరా పట్టణ ఎస్సై పి రామారావు తెలిపారు.

## ఏన్కూరులో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఘన సన్మానం

*ఏన్కూరు,ఆగస్టు 26, ప్రభాత వార్త :*

మండల కేంద్రమైన ఏనుకూరులోని కమ్మవారి కళ్యాణ మండపంలో రాష్ట్ర వ్యవసాయ..మార్కెటింగ్..సహకార..చే నేత..జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన



కార్యక్రమ ము నిర్వహించారు.ఈ సందర్భంగా కమ్మ మహాజన సంఘం నాయకులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని శాలు వాతో సత్కరించి అభినందించారు.అనంతరం సంఘ నాయకులు మాట్లాడుతూ..మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ రంగ అభివృద్ధికి చేస్తున్న కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వర రావు,కమ్మ మహాజన సంఘం అధ్యక్షులు బుగ్గినేని వెంకటేశ్వరరావు,సెక్రటరీ జుజ్జూరు శ్రీనివాసరావు,ట్రెజరీ మాది నేని అశోక్ కుమార్,సభ్యులు పొన్నం హరికృష్ణ,మాదినేని సాయి,అమరనేని వెంకటేశ్వరరావు,వడ్డే రామారావు,గా దే శేషయ్య,స్వర్ణ నరేందర్,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నజ సుందరయ్యకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి.

*ఏన్కూరు,ఆగస్టు 26, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని తూతక్కలింగన్నపేట గ్రామపంచాయతీలో గల ఇందిరానగర్ కాలనీకి చెందిన ఇన్నజ సుందర య్య బుధవారం ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ బానోతు చంద్రావతి సుందరయ్య భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళు లర్పించారు.సుందరయ్య కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చారు.అనంతరం మండల పరిధిలోని బురద రాఘవా పురం గ్రామానికి చెందిన వ్యవసాయమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య సక్రు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదా నికి గురయ్యారు.ఈ విషయం తెలుసుకొని సక్రు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు.రోడ్డు ప్రమాద వివరాలు తెలుసుకొని తగు జాగ్రత్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇటికాల రాజు,ఇన్నజ దేవదాసు,వేల్పుల బిక్షం,కళ్యా ణ్,జానయ్య,శ్రీను,రవి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ను కలిసిన వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్

*వైరా టౌన్ ఆగస్టు 26 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్ర నాయక్‌ను వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ బుధవారం సూర్యాపేటలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్ర నాయక్‌తో పలు అంశాలపై చర్చించారు.ఇందిరమ్మ ప్రభుత్వం



అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం వివరాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరేలా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ మున్సిపల్ వైస్ చైర్మన్ మాదా శ్రీనివాసరావు, వైరా కాంగ్రెస్ నాయకులు చెరుకూరి కిరణ్ పాల్గొన్నారు.

## వైరాలో ఘనంగా మదర్ తెరిసా జయంతి వేడుకలు

*వైరా టౌన్ ఆగస్టు 26 (ప్రభాతవార్త)*

మదర్ తెరిసా జయంతిని పురస్కరించుకుని వైరా మున్సిపాలిటీ 5వ వార్డులోని శారద నర్సింగ్ హోమ్ వద్ద ఉన్న మదర్ తెరిసా విగ్రహానికి మోటపోతుల జోజి ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం నర్సింగ్ హోమ్‌లో చికిత్స పొందుతున్న రోగులకు



పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మదర్ తెరిసా సేవలను స్మరించు కున్నారు. పేదలు, అనాథలు, నిరుపేదలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆమె చేసిన సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. మదర్ తెరిసా ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోటయ్య, పూర్ణకంటి రామారావు, ఓర్సు శ్రీనివాసరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వివాహ ప్రధానం కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్

*కామేపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త:*

వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు శైలజయాదవ్ ల కూతురు మోనిక హరికృష్ణ( వేంసూరు మండలం అడవి రామన్నపాలెం గ్రామానికి చెందిన శ్రీనివాసరావు మహాలక్షి మ్మ ల కుమారుడు) ల వివాహం గురువారం జరగనున్న సందర్భంగా బుధవారం జరిగిన వివాహ ప్రధానం కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్, అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని కలకాలం చల్లగా, అన్యోన్య దాంపత్యంతో సుఖ జీవనంతో, సంతోషంగా ఉండాలనినూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న యాదవులు అడిగిన వాటికి సమాధానంగా యాదవులు రాజక ీయంగా చైతన్యం కావాలంటే ముఖ్యంగా యాదవులు ఐక్యత భావం కలిగి ఉండాలని, యాదవుల అభివృద్ధి కోసం జరిగే కార్యక్రమాలకు రాజకీయాలు వర్గాలకతీతంగా పాల్గొంటే మన హక్కులు మనం సాధించుకోవడానికి అదొక అవకాశం గా మలుచుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, అఖిలభారత యాదవ జిల్లా మహాసభ యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, దుబాకుల శ్రీనివాసులు యాదవ్, మూడు ముంతల గంగరాజు, గజ్జి సూరిబాబు, వెంకటనారాయణ, నరేష్, రామారావు,బంధువులు పాల్గొన్నారు.






## గ్రామీణ వైద్యులపై టీజీఎంసి దాడులను ఆపాలి..

### ఆర్ఎంపీలను బదనాం చేయాలనుకోవడం బాధాకరం

### ఆర్ఎంపీలు పరిదికి మించి వైద్యం చేయొద్దు

### ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు

*కారేపల్లి ఆగస్టు26: ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాలలో అనునిత్యం ప్రజలకు వైద్య సేవ అందిస్తూ ప్రజలకు సహకరిస్తున్న ఆర్ఎంపి వైద్యులపై టీజీఎంసి చేస్తున్న దాడులను నిలిపివేయాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మెడికల్ కౌన్సిల్(టీజీఎంసీ) అనుచిత దాడులతో గ్రామీణ వైద్యులను భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2009లో వైస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు



కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణ ఇచ్చి అర్హత సాధించిన ప్రతి ఒక్క గ్రామీణ వైద్యుడికి ధృవీకరణ సర్టిఫికెట్లు అందించాలని దాదాపు 20 వేల మందికి వెయ్యి గంటల శిక్షణ ఇచ్చిందని,మిగతా వారికి మధ్యలోనే శిక్షణ ఆగిపోయిందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 65వేల మంది ధరఖాస్తులు చేసుకున్నారని వారిలో 55 వేల మందిని అర్హులుగా తేల్చారన్నారు.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణంతో దానికి నిధులు కేటాయింపు లేక ఆప్రక్రియ నిలిచిపోయిందన్నారు.నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పక్రియను కొనసాగిస్తుందని ఆశించామన్నారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపుకు ఆర్ఎంపీలు గ్రామీణ ప్రాంతాలలో కీలక పాత్ర పోషించారని గుర్తుకు చేశారు.గడిచిన మూడేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ వైద్యుల పట్ల ఎటువంటి చిత్తశుద్ధి చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓవైపు టీజీఎంసీ గ్రామీణ వైద్యులపై దాడి చేస్తున్న ప్రభుత్వం స్పందించక పోవటం విచారకరమన్నారు. గ్రామీణ వైద్యులను గ్రామీణులే రక్షి ంచుకుంటారన్నారని ధీమా వ్యక్తం చేశారు.గ్రామీణ వైద్యులు బతుకుదెరువు కోసం పోరాటాలు చేయాల్సిన పరిస్థితిని టీజీఎంసీ తీసుకువస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పంధించి గ్రామీణ వైద్యుల సేవలకు చట్టబద్దత తీసుకురావాలని కోరారు. ఆర్ఎంపీలు పరిధికి మించి వైద్యం చేయద్దుఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని పరిధికి మించి వైద్యం చేసి ఇబ్బందులలో పడద్దని సూచించారు.ఈ సమావేశంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిఅనంతారపువెంకటాచారి,ఉపాధ్యక్షుడు నారపోగు సుదర్శన్,జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసరి శ్రీనివాసరావు,దుస్సా మనోహర్,సింగరేణి మండల అధ్యక్ష,కార్యదర్శులు మండెపూడి వీరయ్య చౌదరి,కార్యదర్శి ఆకారపు రఘు,ఐ.వెంకటేశ్వర్లు,సున్నం రామారావు,బ్రహ్మం,సైదులు దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి లో భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు

*కామేపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త:*

మానవాళికి ప్రేమ, కరుణ, శాంతి, సమానత్వం, సోదరభావం వంటి మానవతా విలువలను బో ధించిన మహనీయుడు మహమ్మద్ ప్రవక్త జన్మ దినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ వేడుకలను బుధవారం కామేపల్లిలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఈ సంద ర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించా రు.జాగారం కూడా చేశారు.ప్రేమను పంచుదాం... శాంతిని పెంచుదాం... కరుణను చూపుదాం... మానవత్వాన్ని నిలబెడదాం అని ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.మిలాద్ ఉన్ నబీ ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఒకరికి మరొకరు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుతున్నారు.అదే విధంగా మండల పరిధిలోని ఊట్కూరు, ముచ్చర్ల, గోవింద్రాల, కెప్టెన్ బంజర, మద్దులపల్లి, పండితాపురం తదితర గ్రామాల్లో కూడా మిలాద్ ఉన్ నబీ వేడుకలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకోవడం జరిగింది.

# సామజిక సేవలో డా. మోహన్స్ హాస్పిటల్




## ఆపదలో అండగా..
## మేమున్నాం అంటూ ముందుకు

కల్లూరు, ఆగష్టు 26, ప్రభాతవార్త

తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జనన ప్రసాదిస్తారని గతంలో పెద్దలనేవారు.ప్రస్తుత పరిస్థితుల్లో కొంతమంది వైద్యులను చూస్తుంటే పునర్జన్మ నిచ్చే నారాయణడిలా భావించే వైద్యులే కాసులు కోసం కక్కుర్తి పడి ప్రాణాలను హరించే యమకింకరులై బాధిస్తుండగా,కార్పొరేట్ వైద్యం వెర్రి తలలు వేయటం మొదలుపెట్టాక మనిషి ప్రాణానికి కూడా రేటు కట్టే పరిస్థితి నెలకొంది.వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తే అనారోగ్యంతో రోగి,ఆసుపత్రుల బిల్లులతో కుటుంబ పెద్ద మరణించాల్సిన పరిస్థితి నెలకొన్న



ఈ పరిస్థితులలో ఆపదలో అండగా మేమున్నాం అంటూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు ఎందరో అభాగ్యుల చేత శభాష్ అనిపించుకుంటున్నది కల్లూరు మండల కేంద్రంలోని డా" మోహన్స్ హాస్పిటల్ యాజమాన్యం. వివరాల్లోకెళ్తే .. జూన్ పదవ తారీఖున ఇందిరమ్మ ఇంటి కోసం గ్రామ సభకు హాజరై ఇంటికి తిరిగి వస్తున్న బాసాని కొండ కోటమ్మ దంపతులను సత్తుపల్లి లోని మదర్ థెరిస్సా కాలేజీ కి సంబంధించిన బస్సు ఢీకొని, తీవ్ర గాయాలతో ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రికి చేరి, ఉన్నది కాస్త అమ్ముకొని అప్పులు పాలై ఈనెల 22వ తేదీన విగత జీవిగా మారిన కోటమ్మ కుటుంబానికి అండగా మేమున్నామంటూ తనవంతు ఆర్థిక సహాయాన్ని డా" మోహన్స్ హాస్పిటల్ వైద్యులు కుదురుపాక మోహన్, ఈ.శ్రావణి అందించారు. కార్పోరేట్ వైద్యం పేరుతో ప్రవేట్ ఆస్పత్రులు కాసులు పోగేసుకుంటున్న ఈ రోజుల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం కాకుండా,ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సాయం అందిస్తున్న మోహన్స్ హాస్పిటల్ యాజమాన్యాన్ని పలువురు అభినందిస్తున్నారు.

## హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం

కల్లూరు, ఆగష్టు 26, ప్రభాతవార్త



కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు ఏనుముల రాము యాదవ్ , హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ యనుముల రుక్మిణి యాదవ్ దంపతుల చిన్న కుమార్తె నిరోషా పుట్టినరోజు, అదేవిదంగా పెద్ద కుమార్తె నాగశ్రీ పుట్టినరోజు కావడం



భారతరత్న ప్రపంచ మానవతావాది, మానవసేవే మాధవసేవ అన్నా మదర్ దెరిస్సా పుట్టినరోజు కావడం తో ఆధ్వర్యంలో హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో టిటిడి కళ్యాణమండపంలో కేక్ కట్ చేసి నిరోషా కు, నాగశ్రీ పుట్టినరోజు, అడ్వాన్స్ శుభాకాంక్షలు చెప్పి .. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున శాంతి నగర్, ప్రభుత్వ ఆసుపత్రి లో 200మంది కీ ఆహారం పాకెట్స్ అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎనుముల రుక్మిణి రాము యాదవ్ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకల్లో వృధా ఖర్చు చేయక, పేదవారికి, నిర్భాగ్యులకి ఆహారం అందించాలని కోరారు.

## 108 సిబ్బందిని అభినందించిన పాత కారాయి గూడెం గ్రామస్తులు

పెనుబల్లి, ఆగష్టు 26, ప్రభాతవార్త



పెనుబల్లి మండలం పాత కారాయి గూడెంలో కొమ్ముగిరి రాములు అనే వ్యక్తి పాము కాటు వల్ల అపస్మారక స్థితిలోకి చేరాడు. సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది ఈ ఎమ్ టి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమండల కృష్ణ , పైలెట్ కట్టం మహేష్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రక్కనే చనిపోయిన పాము, బంధువుల ఇంటి వద్ద ఉన్న కొమ్ముగిరి రాములు ను వెంటనే సత్తుపల్లి108 అంబులెన్స్ లో ఎక్కించుకున్న సిబ్బంది ఆధునిక వైద్యం ప్రారంభించి పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. సకాలంలో స్పందించిన సత్తుపల్లి 108 సిబ్బందిని పాత కారాయి గూడెం గ్రామస్తులు, ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్ , జిల్లా మేనేజర్ ఆలేటి. ప్రణయ్ కుమార్ అభినందించారు.

## సింగరేణి తల్లి రుణం తీర్చుకోలేనిది

### ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు అంకితభావంతో పనిచేయాలి

### సివిల్ విభాగం సీహెచ్ రామకృష్ణ

రుద్రంపూర్, ఆగష్టు 26 ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ తనకు జీవితాన్ని ఇచ్చిందని, సింగరేణి తల్లి రుణాన్ని ఎప్పటికీ తీర్చుకోలేమని కొత్తగూడెం ఏరియా సివిల్ విభాగం సీహెచ్ రామకృష్ణ అన్నారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు అంకితభావంతో విధులు నిర్వర్తించి, సంస్థ అందిస్తున్న వేతనానికి న్యాయం చేయాలని సూచించారు. ఈ నెలలో పదవీ విరమణ చేయనున్న సందర్భంగా బుధవారం రుద్రంపూర్ సీఆర్ క్లబ్‌లో ఏరియాలో పనిచేస్తున్న సుమారు 400 మంది కార్మికులు, కాంట్రాక్ట్ సిబ్బందికి రామకృష్ణ దంపతులు సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సింగరేణి కేవలం ఉద్యోగాన్ని మాత్రమే ఇవ్వలేదని, తమ కుటుంబాలకు జీవనాధారాన్ని కల్పించిందన్నారు. సంస్థ బాగుంటే ఉద్యోగులు, కార్మికులంతా బాగుంటారని, ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేస్తే సింగరేణి మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. విధుల్లో క్రమశిక్షణ, బాధ్యత, అంకితభావం ఎంతో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ సూపర్వైజర్లు గోడల యాకయ్య, సాదిక్, మహబూబ్ పాషా, అంజి, షకీల్, మద్దెల శ్రీనివాస్, మోతి, సంజయ్, పంపు ఆపరేటర్లు, డ్రైవర్లు, విభాగ సిబ్బంది సుమంత్, షబీర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## వాట్సాప్ మెసేజ్ తో స్పందించిన యువకుడు

అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగష్టు 26:



రక్తదానం అంటే కేవలం రక్తం ఇవ్వడం కాదు,ఒక ప్రాణానికి మరో అవకాశం ఇవ్వడం అనే మాటలను నిజం చేస్తూ బీఆర్ఎస్ యువజన నాయకుడు గద్దల రామకృష్ణ మానవత్వాన్ని చాటుకున్నారు. అశ్వాపురం మండలంలోని మారుమూల మామిళ్ళ వాయి గిరిజన ప్రాంతానికి చెందిన ఏడేళ్ల బాలుడికి అత్యవసరంగా రక్తం అవసరం అంటూ వాట్సాప్ గ్రూపులో వచ్చిన సందేశాన్ని చూసిన గద్దల రామకృష్ణ ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించారు. భద్రాచలంలోని రవికుమార్ హాస్పిటల్‌కు వెళ్లి రక్తదానం చేసి బాలుడి ప్రాణాలను కాపాడేందుకు తన వంతు సహాయం అందించారు.ఇది రామకృష్ణ చేసిన 29వ రక్తదానం కావడం విశేషం. అవసరమైన సమయంలో స్పందించి తన రక్తాన్ని అందించడం ద్వారా ఆయన మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.విషయం తెలుసుకున్న మండల ప్రజలు,యువత రామకృష్ణను అభినందిస్తున్నారు

## మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభానికి ఏర్పాట్లు

అశ్వాపురం,ప్రభాతవార్త,ఆగష్టు 26;



మారెళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని మంత్రులు ఆగష్టు 29 న ప్రారంభించనున్న నేపథ్యంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పనులను పరిశీలించారు.మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు.ఈ నెల 29న మంత్రుల చేతుల మీదుగా పథకం ప్రారంభోత్సవం జరగనున్నట్లు తెలిపారు. మిగిలి ఉన్న పనులను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ప్రారంభోత్సవానికి ముందు పనుల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.మంత్రుల పర్యటనకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే పాయం సమీక్ష నిర్వహించారు.ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు.ఎత్తిపోతల పథకం అందుబాటులోకి రావడంతో తుమ్మలచెరువు ఆయకట్టు రైతులకు సాగునీటి సమస్యకు పరిష్కారం లభించనుందని పేర్కొన్నారు.

## ప్రధాన రహదారిపై వృద్ధ దంపతుల ఆందోళన

కల్లూరు, ఆగష్టు 26, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని చిన్న కోరుకొండి గ్రామంలో బుధవారం డ్రైనేజ్ స్థల సేకరణలో డ్రైనేజీ నిర్మాణంలో మొదలైన వివాదంతో వృద్ధ దంపతులైన నరసింహారావు గోవర్ధన వృద్ధ దంపతులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు .తమ ఇంటి ముందు అధికారులు రాజకీయ నాయకులు కలిసి ఏకపక్షం చేసే స్థల సేకరణలో డ్రైనేజీ నిర్మాణ విషయంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు గ్రామంలో రాజకీయ నాయకులు ప్రముఖులు పక్షపాతం వహించి నిర్మిస్తున్నారని ఈ విషయమై ఎన్నిసార్లు చెప్పినా వినడం లేదని అందుకని మందు డబ్బాతో ఆందోళనకు దిగడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ విషయమై సమాచారం అందుకున్న కల్లూరు పోలీసులు సర్ది చెప్పి ఆందోళనను విరమింప చేశారు.



# గ్రామాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి సీతక్క



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 26:** గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఏటూరునాగారం మండలం శివాపూర్ గ్రామంలో 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డు, సీసీ డ్రైన్లను మంత్రి బుధవారం ప్రారంభించారు. అనంతరం శివాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గోగుపల్లిలో 55 లక్షల రూపాయలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును ప్రారం భించారు. అనంతరం ఏటూరునాగారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ నిధులు 2 కోట్ల 28 లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మారుమూల గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రహదారులు, మురుగునీటి కాలువల నిర్మాణంతోపాటు వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో వసతుల కల్పనకు అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్స వడ్ల వెంకన్న , జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుండ్ల దేవేందర్ ,జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ రఘు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షునిగా మల్లేష్

**కూసుమంచి,ఆగస్టు 26 (ప్రభాతవార్త) :**



ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) జిల్లా ఉపాధ్యక్షునిగా కూసుమంచి మండల పరిధిలోని, గైగోళ్ళపల్లి గ్రామానికి చెందిన గుండెపంగు మల్లేష్ ఎన్నికయ్యారు. ఈనెల 23, 24వ తేదీలలో సత్తుపల్లి పట్టణంలోని లక్ష్మీ ప్రసన్న గార్డెన్స్ లో రెండు రోజులపాటు జరిగిన ఏఐటీయూసీ జిల్లా 17వ మహాసభలలో ఈ ఎన్నిక జరిగినట్లు మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మల్లేష్ మాట్లాడుతూ.. ఏఐటియుసి ద్వారానే కార్మికులకు, కార్మికుల చట్టాలకు రక్షణ ఉంటుందని, భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలనీ పోరాడింది ఏఐటీయూసీ మాత్రమే అని అన్నారు. రాబోయే రోజులలో కార్మికుల హక్కులు, వారి పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలు చేపడతామని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు జిల్లాలో ఏఐటియుసి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల పొట్ట గొట్టే సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన ఏఐటియుసి రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, సీపీఐ జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా సీపీఐ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ సంగబత్తుల వెంకటరెడ్డి స్ఫూర్తితో మల్లేష్ 2010లో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ద్వారా ప్రస్థానం మొదలుపెట్టి సంఘంలో మండల, డివిజన్, జిల్లా బాధ్యతలు నిర్వర్తించి, అప్పటి సీపీఐ జిల్లా కార్యదర్శి భాగం హేమంతరావు సూచనల మేరకు సీపీఐ కూసుమంచి మండల కార్యదర్శిగా రెండు దఫాలుగా సేవలు అందించారు. ఈ సందర్భంగా మండలంలోని సీపీఐ, ప్రజా సంఘాల, కార్మిక సంఘాల నాయకులు మల్లేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# మంగపేటలో చేయూత పెన్షన్ల పంపిణీ

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందించడమే

## కాంగ్రెస్ పార్టీ లక్ష్యం : మంత్రి సీతక్క

**మంగపేట ఆగష్టు26, ప్రభాతవార్త.** మంగపేట మండల కేంద్రంలోని గంపొనిగూడెం రైతు వేదిక వద్ద చేయూత పెన్షన్లకు సంబందించిన పత్రాలను అందించారు. లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణ మంచి నీటి సరఫరాల శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లా డుతూ, ప్రజా ప్రభుత్వం పేదలు, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు తదితర వర్గాల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ములుగు జిల్లాకు ప్రజా ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో గ్రామాల అభివృద్ధిని పట్టించు కోలేదని విమర్శించారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, చెక్‌డ్యామ్‌లు తదితర అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఏటూరునాగారం నుంచి దుగనిపల్లి వరకు జాతీయ రహదారి అభివృద్ధికి రూ.43 కోట్ల నిధులు, కాటాపూర్ నుంచి మంగపేట వరకు రహదారి అభివృద్ధికి రూపాయలు 16 కోట్ల నిధులు మంజూరు చేసి టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి సీతక్క వెల్లడించారు. చేయూత పెన్షన్లతో పాటు వివిధ సంక్షేమ పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఒంటరి మహిళలు, వికలాంగులు తదితర అర్హులైన వారికి ప్రత్యేకంగా పెన్షన్లు అందిస్తూ వారి జీవనానికి భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ములుగు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని మంత్రి సీతక్క అన్నారు. ఇటీవల ములుగులోని మల్లూరు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధి గురించి ప్రస్తావించిన సందర్భంలో, మంగపేటలోని శ్రీ హేమాచల



లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి కూడా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాఠశాలలు, దేవాలయాలు, రహదారులు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తూ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఎంపీడీవో భద్రు నాయక్, జిల్లా పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి,ఆర్టిఏ డైరెక్టర్ వసంత శ్రీను, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు మురుకుట్ల నరేందర్, మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల, జిల్లా కార్యవర్గ సభ్యులు పాయం అనిత జిల్లా యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎడ్ల నరేష్, మండల యూత్ అధ్యక్షులు బాడిషా ఆదినారాయణ, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హాస్టల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**నేలకొండపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త:**

ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న మెస్ ఛార్జీలను విడుదల చేసి, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్. నాగుల్ మీరా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ కళాశాల బాలుర హాస్టల్‌ను ఆయన సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. హాస్టళ్లలో బెడ్లు, పరుపులు, కిటికీలకు జాలీలు, మరుగుదొడ్ల కొరత ఉందని, శిథిలావస్థలో ఉన్న భవనాలను మరమ్మతులు చేయాలని ఆయన చెప్పారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. సెప్టెంబర్ 10, 11 తేదీల్లో ఖమ్మం పట్టణంలో జరిగే ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా 27వ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉస్మాన్, మనోహర్, గోపీచంద్, నిశాంత్, చరణ్, సాయి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ అధ్వర్యంలో అవగాహన సదస్సు

**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త :.**

వెంకటాపురం మండలం తిప్పాపురం పంచాయతీ పరిధిలో లో గల పెంకవాగు గ్రామంలో కమ్యూనిటీ హాల్ లో అడవి ఆహార పదార్థాలు మరియు ఔషధ మూలికలపై సాంప్రదాయ జ్ఞాన డాక్యుమెంటేషన్ పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫ్ బి ఒ అశ్విని ఫ్ స్ ఓ చంద్రమోహన్ సర్పంచ్ చందా శిరీష పాల్గొన్నారు. అశ్విని మాట్లాడుతూ అడవి ఆహార పదార్థాలు మరియు ఔషధ మూలికలు గ్రామీణ, గిరిజన సమాజాల జీవన విధానంలో ముఖ్యమైన భాగంగా ఉన్నాయి. తరతరాలుగా ప్రజలు అడవిలో లభించే వివిధ ఆకులు, కాయలు, పండ్లు, వేర్లు, గింజలు మరియు ఇతర సహజ వనరులను ఆహారంగా ఉపయోగిస్తూ వస్తున్నారు. అదేవిధంగా, స్థానికంగా లభించే ఔషధ మొక్కల ఉపయోగం, వాటి గుర్తింపు, సేకరణ మరియు సంప్రదాయ వినియోగంపై విలువైన జ్ఞానం సమాజంలో ఉంది. ఈ అధ్యయనం యొక్క




ప్రధాన ఉద్దేశ్యం స్థానిక ప్రజల్లో ఉన్న అడవి ఆహారాలు మరియు ఔషధ మూలికలకు సంబంధించిన సాంప్రదాయ జ్ఞానాన్ని సేకరించి, పద్ధతిగా నమోదు చేయడం. ఈ జ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచడంతో పాటు, జీవవైవిధ్య పరిరక్షణ మరియు స్థానిక సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు దోహదపడటం ఈ డాక్యుమెంటేషన్ యొక్క ముఖ్య లక్ష్యం. ఈ కార్యక్రమానికి వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్ వాజేడు మండల కోఆర్డినేటర్ జి కామేష్ యానిమేటర్స్ ప్రశాంత్ నరేష్ ఉషా ఇందిరా పద్మ గ్రామస్థులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్**

**గణేష్ నిమజ్జనం సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి**

**వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి**

**నిమజ్జనం పాయింట్ల వద్ద గజ ఈతగాళ్లు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచాలి**

**కాల్వొడ్డు మున్నేరు, ప్రకాష్‌నగర్, తీర్థాల వద్ద గణేష్ నిమజ్జనం ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం కలెక్టరేట్ ఆగస్టు 26: (ప్రభాతవార్త)**
ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు. ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాల వద్ద ఆకేరు నది పరిసరాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనానికి అనువైన ప్రదేశం, నీటి మట్టం, రహదారి మార్గాలు, వాహనాల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పోలీసు అధికారులు, స్తంభాద్రి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు మున్నేరు, ప్రకాష్‌నగర్ వద్ద నీటి మట్టాన్ని, గణేష్ నిమజ్జనానికి ఉన్న అవకాశాలను పరిశీలించారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నిమజ్జనం ప్రదేశాలను సమగ్రంగా పర్యవేక్షించి ప్రజలకు అనువుగా తుది నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ వినాయక చవితి నుండి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పబ్లిక్ అడ్రస్ సిస్టం, తగినంత లైటింగ్, బారికేడ్లు, తాగునీటి సరఫరా, మొబైల్ టాయిలెట్లు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకున్న అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద గత ఈత గాళ్లను, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగా అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు అవసరమైన రక్షణ పరికరాలు సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో నీటి లోతు, ప్రవాహ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించమని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని ప్రధాన మార్గాల్లో పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంచాలని అన్నారు. భక్తులు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు ఉత్సవ కమిటీల సహకారించి ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించే ఎదుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ సంయమనం పాటించాలని కలెక్టర్ కోరారు, ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో పూర్తి స్థాయిలో సమన్వయంతో సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రామాంజనేయులు, ఇరిగేషన్ సిఈ వసంతి, ఎస్పీ ఎం వెంకటేశ్వర్లు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాసరెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తాసిల్దార్ జయ చందర్ తదితరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణతో విద్యార్థులు ముందుకు సాకాలి

**ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్**

**గురువు డోలీ రాజనర్సయ్యకు ఘన సన్మానం**

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 26, ప్రభాతవార్త**
విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్ది, ఉన్నత వ్యక్తులుగా ఎదిగేలా మార్గదర్శకం చేసేలా కృషి చేసిన గురువులను ఎప్పటికీ మర్చిపోవద్దని ఇంటెలిజెన్స్ ఎస్పీ డి. రమేష్ అన్నారు. రిటైర్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ డోలీ రాజనర్సయ్య 87వ పుట్టినరోజు వేడుకలను ఖమ్మం ఖానాపురం హావేలీ మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శిష్యుడు, ఇంటెలిజెన్స్ ఎస్పీ డి. రమేష్ ఈ వేడుకలను ఆత్మీయంగా నిర్వహించారు. తనతో పాటు అనేకమంది విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్ది, ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దారని అన్నారు. క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలిలో రాజనర్సయ్య అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని, 87 ఏళ్ల వయస్సులోనూ ఆయన ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉండటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మినీ ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో శిష్యులు, అభిమానులు, సీనియర్ వాకర్ ఆలేటి శ్రీనివాసరావుతో పాటు పలువురు వాకర్స్ పాల్గొన్నారు.

# కంటి చూపుతోనే జీవితానికి వెలుగు

**దృష్టిలోపాన్ని నిర్లక్ష్యం చేస్తే జగత్తే అంధకారం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త:**



కంటి చూపుతోనే మానవ జీవితానికి నిజమైన వెలుగు చేకూరుతుందని, దృష్టి లోపాలను నిర్లక్ష్యం చేస్తూ జగత్తును అంధకారం చేసుకోవద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఫినిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన శంకర కంటి ఆస్పత్రి వారి సహకారంతో లక్ష్మీదేవిపల్లి మండలం పునుకుడుచెలక జేపీ పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సాబీర్ పాషా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. మానవ శరీరంలో కళ్ళు అత్యంత కీలకమైన భాగమని, కంటి చూపు లోపిస్తే నిత్య జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులు వర్ణనాతీతమని పేర్కొన్నారు. ఆహార నియమాలు పాటిస్తూ కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. మారుమూల గిరిజన పల్లెను ఎంచుకుని పేదల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయతోపాటు అవసరమైనవారికి ఉచిత ఆపరేషన్లు నిర్వహించేందుకు ముందుకురావడం అభినందనీయమన్నారు. ఫినిక్స్ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎంతో ఆదర్శనీయమని, భవిష్యత్తులోనూ గ్రామీణ ప్రాంత ప్రజల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, సీపీఐ నాయకులు దీటి లక్ష్మీపతి, జలీల్ పాషా, దారా శ్రీను, సర్పంచులు రాంబాబు, తాటి లక్ష్మణ్, ఉమ, మోనిక, రాము, ఎట్టి ఈశ్వర్, నరసింహారావు, శ్రీను, గోపాల్, వైద్యులు మరియా, జీవేరియా పాల్గొన్నారు.



# 27న గ్రామసభలు

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, ఆగస్టు 26 ప్రభాతవార్త**
ఓటర్లందరూ తమ ఓటు హక్కును నిర్ధారించుకునేందుకు ఈ నెల 27న గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అంకిత్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఈ సభలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ముసాయిదా ఓటరు జాబితాను ప్రజల సమక్షంలో చదివి వినిపించనున్నారు. ప్రతి ఓటరూ సభలకు హాజరై ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పేరు, ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. "మీ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తెలుసుకోండి.. మీ ఓటు హక్కును కాపాడుకోండి.. ప్రజాస్వామ్యంలో మీ భాగస్వామ్యాన్ని చాటుకోండి" అని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# భద్రాచలం గిరిజన మ్యూజియానికి ఆధునిక హంగులు



**భోపాల్ మ్యూజియం తరహాలో సరికొత్త రూపం**

**అభివృద్ధికి రూ.కోటి నిధులు..**

**ఐటీడీఏ పీవో బి.రాహుల్**

**భద్రాచలం, ఆగస్టు 26 (ప్రభాతవార్త):**
భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను త్వరలో అన్ని హంగులతో అత్యాధునికంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు. సందర్శకులను విశేషంగా ఆకట్టుకునేలా మ్యూజియంను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ న్యూఢిల్లీ కార్యాలయం సూచనల మేరకు మధ్యప్రదేశ్‌లోని భోపాల్ గిరిజన మ్యూజియంను పరిశీలించేందుకు ఐటీడీఏ బృందంతో కలిసి బుధవారం భద్రాచలం నుంచి బయలుదేరినట్లు పీవో రాహుల్ వెల్లడించారు. భోపాల్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన కళాఖండాలు, గిరిజన సంస్కృతి ప్రతిబింబించే అంశాలు, సందర్శకులను ఆకట్టుకునే ఇతర సౌకర్యాలను పరిశీలించి, వాటి తరహాలో భద్రాచలం మ్యూజియంను తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.2025 ఏప్రిల్‌లో తెలంగాణ రాష్ట్ర అప్పటి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా భద్రాచలం గిరిజన మ్యూజియం ప్రారంభమైందని రాహుల్ తెలిపారు. అప్పటి నుంచి మ్యూజియాన్ని సందర్శించే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ప్రారంభమైన ఏడాదిలోపే పర్యాటక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా బెస్ట్ అవార్డు అందుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. మ్యూజియంను పూర్తిస్థాయి హంగులతో అభివృద్ధి చేసేందుకు కేంద్ర గిరిజన సంక్షేమ శాఖకు ప్రతిపాదనలు పంపగా, రూ.కోటి నిధులు మంజూరైనట్లు పీవో తెలిపారు. ఈ నిధులతో భద్రాచలం ప్రాంత గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, జీవన విధానాన్ని ప్రతిబింబించేలా మ్యూజియంను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. భోపాల్ పర్యటన అనంతరం అక్కడి మ్యూజియం ప్రత్యేకతలను అధ్యయనం చేసి, భద్రాచలం గిరిజన మ్యూజియంలో అవసరమైన మార్పులు, ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని రాహుల్ తెలిపారు. భవిష్యత్తులో ఇది పర్యాటకులకు ప్రధాన ఆకర్షణగా నిలిచేలా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీవో పవన్ వేణు, ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, మ్యూజియం ఇన్‌చార్జి వీరాస్వామి, ఐటీడీఏ సిబ్బంది సూపల్ శివ తదితరులు పాల్గొన్నారు.